

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# చదువుకుంటేనే సమాజంలో గౌరవం

◆ ఆడపిల్లలు బాగా కష్టపడి చదవాలి
◆ రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** చదువుకుంటేనే సమాజంలో గౌరవం ఉంటుందని, ముఖ్యంగా ఆడప్లిలలు ప్రతి ఒక్కరూ చదవాలని అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియం సమీపంలో కోటి 70 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాల వసతి గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గిరిజనులు తరతరాలుగా గ్రామాలకు దూరంగా ఉంటూ తాగునీరు, రహదారి సౌకర్యాలు లేక ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడ్డారని, కిలోమీటర్లు నడిచి వెళ్లి నెత్తిన బిందెలు పెట్టుకుని నీళ్లు తెచ్చుకునే పరిస్థితి ఉండిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దామని, తండాల రూపురేఖలు మారిపోయాయని, అన్ని గ్రామాల మాదిరి వసతి సౌకర్యాలు కల్పించామని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత మహబూబ్‌నగర్ స్వరూపమే మారిపోయిందని పేర్కొన్నారు. అగ్రవర్ణాల పేదలకు కూడా అన్ని అవకాశాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో గిరిజన విద్యార్థులు, ఉద్యోగులు యువత కోసం 15 కోట్ల 65 లక్షల రూపాయలతో వివిధ సంస్థలను నిర్మించామని, నాలుగు కోట్ల 20 లక్షలతో గిరిజన బాలికల పాఠశాలను నిర్మిస్తున్నామని, రెండు కోట్ల 70 లక్షలతో ఇటీవలే గిరిజన వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌ను ప్రారంభించామని, మరో నాలుగు కోట్ల 20 లక్షలతో మహబూబ్‌నగర్‌లో గిరిజన రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణంలో ఉందని, అంతేకాక జడ్చర్లలో కూడా గిరిజన రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. కోటి పది లక్షలతో నిర్మించిన గిరిజన భవనాన్ని ఇటీవలే ప్రారంభించుకున్నామని, దాని పక్కనే సేవాలాల్ మహరాజ్ భవనం కడుతున్నామని, ప్రత్యేకంగా దేవాలయం కూడా నిర్మిస్తున్నామని తెలిపారు. దాంతో పాటు ఇప్పుడు కోటి 70 లక్షలతో నిర్మించుకున్న ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాల వసతి గృహాన్ని ప్రారంభించుకున్నామని వెల్లడించారు. హైదరాబాద్ తర్వాత మహబూబ్‌నగర్‌లోనే గిరిజన భవన్ నిర్మించిన ఘనత తమదేనని తెలిపారు. జిల్లాలోని గిరిజనులు ఈ సౌకార్యలుసద్వినియోగం చేసుకోవాలని, అందరూ చదువుకోవాలని, ప్రత్యేకించి ప్రతి ఆడబిడ్డ చదువుకోవా లని, చదువుకుంటేనే గౌరవం వస్తుందని తెలిపారు. గిరిజన సంక్షేమ వసతి గృహంలో నాణ్యమైన భోజనాన్ని అందించాలని, ప్రత్యేకించి మెస్‌కోసం ఒక ఇంఛార్జిని నియమించాలని, ప్రతి గిరిజన విద్యార్థిని గ్రూప్‌వన్‌తో పాటు, ఎస్సై, కానిస్టేబుల్ శిక్షణ తీసుకోవాలని, కంప్యూటర్ ల్యాబ్ మంజూరు చేస్తామని, కంప్యూటర్ విద్యనేర్చుకోవాలని, ఒక లక్ష్యంతో కష్టపడి చదివి ముందుకెళ్లాలని అన్నారు. రూ. 15 కోట్లతో పక్కనే ఉన్న జిల్లా స్టేడియంలో అన్ని వసతులు కల్పిస్తున్నామని గిరిజన విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారి చత్రు నాయక్, మున్సిపల్ ఛైర్మన్ కె.సి. నర్సింహులు, మార్కెట్ కమిటి ఛైర్మన్ అబ్దుల్ రహమాన్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గణేష్, కౌన్సిలర్లు రామ్‌లక్ష్మణ్, కిశోర్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రశాంత్, మోతిలాల్, లక్ష్మణ్ నాయక్, గిరిజన సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు రాజునాయక్, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు దేవుజానాయక్, టీఎన్‌జిఓల జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రానాయక్, గిరిజన సేవాసంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రవిందర్ నాయక్, నాయకులు కిషన్ పవార్, హరిచందర్ పాల్గొన్నారు.



బాలికల వసతి గృహాన్ని ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## సకల విఘ్నాలు తొలగాలి

-వినాయక పూజల్లో మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** సకల విఘ్నాలు తొలగించేలా ప్రజలకు గణనాథుడి ఆశీస్సులు ఉండాలని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ ఆకాంక్షించారు. మహబూబ్‌నగర్ ఓల్డ్ ఆసుపత్రి చౌరస్తా సమీపంలో మహేంద్ర కమిటిహాల్ వద్ద పలుచోట్ల ప్రతిష్టించిన వినాయక మండపాలకు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. వినాయక చవితి వేడుకలు కుల, మతాలకతీతంగా ప్రజలందరిని ఏకం చేస్తున్నాయని తెలిపారు. క్లాక్‌టవర్ సమీపంలో హమాలీ సంఘం ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన వినాయక మండపంలో పూజలు చేసి అన్నదానం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. మంత్రి వెంట మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గణేష్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్ తదితరులు ఉన్నారు.



మంత్రిని సన్మానిస్తున్న దృశ్యం

## 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలి

-బాధితులకు న్యాయం చేయకపోతే ప్రజాపోరాటం: సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ

**నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన దళిత రైతుల భూమి విషయంలో 2013 భూసేకరణ చట్టం అమలు పరచాలని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సారథ్యంలో అధికార పార్టీ నాయకులు మోసం చేసి సర్వే పేరుతో సంతకాలు చేయించుకుని వాళ్లని నట్టేట ముంచారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ అన్నారు. గురువారం ఉయ్యాలవాడలో రైతులతో మాట్లాడారు. కనీసం బతకడానికి కూడా ఇల్లు కూడా లేని దళితులు తమ ఇష్టపూర్వకంగా భూములు ఇచ్చారని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఒకటి, రెండు ఎకరాల భూములు ఉండే దళితులు ప్రభుత్వానికి దానంచేసే శక్తి సామర్థ్యాలు లేనివారని ఆ విషయం ప్రతిఒక్కరికి తెలుసని అన్నారు. భూములు తీసుకున్న 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో అధికార పార్టీ నాయకులు భయ భ్రాంతులకు గురి చేసి వారితో సంతకాలు పెట్టించుకున్నారు తప్ప ఇష్టపూర్వకంగా పెట్టలేదని అన్నారు. ఉన్న భూమిని ప్రభుత్వం తీసేసుకోవడంతో వాళ్లు నిరాశ్రయులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులు, బడుగు, బలహీన వర్గాల పట్ల స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి వైఖరి మారాలని అన్నారు. బాధితులకు న్యాయం చేయకపోతే ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.సాగర్, రాష్ట్ర నాయకులు జంగారెడ్డి, జిల్లా కార్యదర్శి పర్వతాలు, కార్యదర్శులు, సభ్యులు ఆర్. శ్రీనివాస్, కె. గీత, మండల కార్యదర్శి అశోక్, సిఐటియు, కెవిపిఎస్ జిల్లా నాయకులు రామయ్య, కాశన్న, సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ

## స్టేట్ ర్యాంకులు సాధించిన జాగృతి విద్యార్థులు

● అభినందించిన డీఐఈఓ జాకీర్ హుస్సేన్

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్1 ప్రభాత వార్త:** ఇటీవల విడుదలైన ఐ-పాస్ 2022 ప్రథమ సంవత్సరం ఫలితాల్లో వనపర్తి జాగృతి కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో దేవిక మరియు ఎం.శ్రావణి 470 మార్కులకు గాను 467 మార్కులతో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు. పట్టణ టాపర్ గా సాధక ఫిర్దోస్, శ్రీరామ్, తరుణ్ 465 మార్కులతో స్టేట్ 3వ ర్యాంకు సాధించారు. జి.స్మృతి, హరిత, కిషోర్ 464 మార్కులతో స్టేట్ 4వ ర్యాంకు సాధించినట్లు కళాశాల అధ్యాపక బృందం తెలిపారు. బైపీసీ లో యు.వైష్ణవి, సుప్రియ 440 మార్కులకు గాను 436 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు మరియు నందిని 435 మార్కులతో స్టేట్ 3వ ర్యాంకు సాధించారు. కె.చందు, స్వాతి, కవిత 434 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు సాధించారు. అలాగే సీఈసీ లో ఆర్.దీపిక 485 మరియు జి.ప్రవీణ్ 485, మనీష 478 మార్కులతో ఉమ్మడి జిల్లాలో టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా డీఐఈఓ జాకీర్ హుస్సేన్ విద్యార్థిని విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందిచారు. భవిష్యత్ లో ఉన్నత స్థానాలకు చేరుకునే విధంగా కష్టపడి చదివి జిల్లా కు పేరు తీసుకు రావాలి ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అంబటి వినోద్ కుమార్, యాజమాన్య సభ్యులుభాస్కర్, శ్యామ్ కుమార్, సత్యనారాయణ ఉన్నారు



విద్యార్థులను అభినందిస్తున్న డీఐఈఓ జాకీర్ హుస్సేన్

## నీటి సంప్‌లో పడి చిన్నారి మృతి

**భూత్పూర్, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** భూత్పూర్ పట్టణానికి చెందిన గడ్డం నర్సింహులు ఏడాది న్నర కూతురు గడ్డం అలేఖ్య గురువారం ఇంటి ఆవరణలో ఉన్న నీటి కుళాయి సంపులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందింది. చిన్నారి నీటి సంప్‌లో పడిన విషయాన్ని ఎవరికి తెలియకపోవడంతో తండ్రి నర్సింహులు వెతుకుతూ నీటి సంప్‌లో చూడగా చిన్నారి అలేఖ్య నీళ్లు మింగి అడుగుభాగానికి చేరుకుని చావు బ్రతుకుల మధ్య కొట్టు మిట్టాడుతుండగా కొన ఊపిరితో ఉన్న చిన్నారిని వారి తలి తండ్రులు బంధువులు దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తీసుకు వెళ్లగా అప్పటికే చిన్నారి అలేఖ్య మృతి చెందినట్లు చెప్పారని మృతురాలి తండ్రి నర్సింహులు విలపిస్తూ తెలిపారు. చిన్నారి మృతి పట్ల మున్సిపల్ ఛైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సత్తూరు నారాయణగౌడ్, నాయకులు తోక మురళిధర్‌గౌడ్, సత్తూరుఅశోక్ గౌడ్, దళితరత్న బోరింగ్ నర్సింహులు, గడ్డం రాములు, గడ్డం ప్రేమ్, వడ్ల బ్రహ్మయ్య, డీలర్ గడ్డం నరి ంహులు, మండి ఆటో వెంకటయ్య, గడ్డం యాదయ్య తీవ్ర ఆవేదనతో పాటు సంతాపాన్ని వ్యక్తం చేశారు.



మృతి చెందిన చిన్నారి గడ్డం అలేఖ్య (ఫైల్)

## పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల అమలు

● ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ కార్డులు అందజేస్తున్న దృశ్యం



**కల్వకుర్తి, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్నట్లు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారా యణరెడ్డిలు తెలిపారు. కొత్త లబ్ధిదా రులకు ఆసరా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని కల్వకుర్తి పట్టణంలోని సీకేఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఎంపీడీఓ ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ చైర్మన్ పద్మావతి, పట్టభద్రుల ఎమ్మెల్సీ వాణి సురభిదేవీ, నాగర్‌కర్నూల్ జిల్లా జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, జెడ్పీటీసీ భరత్‌ప్రసాద్ హాజరై నూతనంగా మంజూరైన 24 గ్రామ పంచాయతీలకు సంబంధించిన 1213 మందికి ఆసరా పెన్షన్ కార్డులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై విమ ర్శలు చేస్తున్న బీజేపీ, కాంగ్రెస్ నేతలు అధికారంలో ఉన్న ఆయా రాష్ట్రాల్లో ఈ పతకాలు చేసు_న్నారా అని ప్రశ్నించారు. ప్రజా క్షేమంరాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వంముందుకు సాగుతుం దన్నారు. ప్రజా క్షేమం కోసం ఎంతటి ఆర్థిక భారమైన భరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. 65 ఏళ్ల నుంచి 57 ఏళ్ల వరకు తగ్గిస్తూ కేసీఆర్ తీసుకున్న నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 36లక్షల మందికి ఆసరా పెన్షన్లు అందుతున్నాయన్నారు. రాష్ట్రంలో అర్హులైనవృద్ధులు, వితంతవులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, ఫైలేరియా, హెచ్‌ఐవి రోగాలు భారిన పడిన వారికి, నేత, గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలఆసరా పింఛన్లు అందజేస్తుందని తెలిపారు. తాజాగా డయాలసిస్ సోకిన వారికి కూడాఇవ్వాలని సీఎం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దివ్యాంగులకు నెలకు రూ.3016, వృద్ధులు, వితంతవులకు కేటగిరిల వారిగా నెలకు రూ.2016ల చొప్పున అందిస్తున్నామన్నారు. కొత్త లబ్ధిదారులకు ఆసరా పెన్షన్లు అందించడంతో లబ్ధిదారుల్లో నూతనూత్తేజం పెరిగింది. కార్యక్రమంలో ఎంపీపీ సామ మనో హర, మున్సిపల్ చైర్మన్‌ఎద్మ సత్యం, వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్, పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షులు విజయ్‌గౌడ్, సర్పంచ్‌లు ఎముక జంగయ్య, పద్మ అంజి యాదవ్, సుశీల ఈశ్వరయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, కౌన్సిలర్లు సూర్యప్రకాష్‌రావు, ఏజాస్, నాయకులు కుడుముల మనోహర్‌రెడ్డి ఉన్నారు.

# 30 వరకు రాష్ట్రీయ పోషణ మాసం

◆ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లల శాతాన్ని సున్నాకు తగ్గించాలి: నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** రాష్ట్రీయ పోషణ్ అభియాన్ మాసంలో భాగంగా ఈనెల చివరి నాటికి తక్కువ బరువు, ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లల శాతాన్ని సున్నాకు తగ్గించాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ ఒకటో తేదినుండి 30వ తేదీ వరకు రాష్ట్రీయ పోషణ్ మాసంగా నిర్వహించేందుకు ఆదేశించిన నేపథ్యంలో గురువారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన లైన్ డిపార్టుమెంట్‌లతో జిల్లాస్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న పిల్లల్లో సరైన ఎదుగుదలకు కేవలం స్త్రీ, శిశు సంక్షేమ శాఖనే కాకుండా వారి చుట్టు ఉన్న పరిసరాలు దోహదపడతాయన్నారు. వారికి సరైన వైద్యం, సురక్షితమైన తాగునీరు, మంచి బలవర్ధక ఆహార పదార్థాలు అవసరమౌతాయని అందుకే లైన్ డిపార్టుమెంట్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ నెలాఖరులోగా అన్ని అంగన్‌వాడి కేంద్రాలకు సురక్షితమైన తాగునీరందించే విధంగా నల్లాలు బిగించి పూర్తి నివేదిక అందించాల్సిందిగా మిషన్ భగీరథ అధికారిని, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. అదే విధంగా పిల్లలు చేతులు శుభ్రంగా కడుక్కొని తినాలనే విషయంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా సంక్షేమ శాఖ, వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో ఆర్‌బిఎస్‌కె బృందం బ్యానర్లు పెట్టుకునిపోయిన ప్రతి పాఠశాలలో, ప్రతి అంగన్‌వాడి కేంద్రంలో అవగాహన కల్పించి ప్రచారం చేయాలని ఆదేశించారు. వైద్య సమస్యలతో జిల్లాలో ఎంతమంది పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు, వయస్సుకు తగ్గ ఎత్తు లేకుండా ఉన్నారో వివరాలు సేకరించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ మాసం మొదటి వారంలో జిల్లా విద్యాశాఖతో సమన్వయం చేసుకుని పిల్లలు ఎత్తులు, బరువులు తప్పులు లేకుండా తీయాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారులను సూచించారు. రెండవ వారంలో క్యాంపులు, ర్యాలీల ద్వారా అవగాహన కార్యక్రమాలు, 3వ వారంలో న్యూట్రిగార్డెన్, కిచెన్ గార్డెన్‌పై అవగాహన కల్పించాలన్నారు. 4వ వారంలో పోషణ్ మేళా నిర్వహించాలని పౌష్టికాహారం కలిగిన పదార్థాలపై అవగాహన కల్పించాలని సూచించారు. న్యూట్రి గార్డెన్ల ఏర్పాటుకు అంగన్‌వాడి కేంద్రాలకు అవసరమైన మట్టి, మొక్కలు, ట్రీగార్డ్స్ ఉచితంగా అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఉత్తమ న్యూట్రిగార్డెన్, అంగన్‌వాడి కార్యకర్తలకు సన్మానం చేద్దామని సూచించారు. ఆర్‌బిఎస్‌కె సిబ్బంది ఈ మాసంలో ఎక్కడెక్కడ ఏఏ స్కూల్‌లో సందర్శించారో నివేదిక ఇవ్వాల్సిందిగా డీఈఓను ఆదేశించారు. కొన్ని కెజిబివిలు, ఆశ్రమ పాఠశాలల్లో ముక్కినబియ్యం, పురుగుల బియ్యం ఉన్నాయని ఆరోపణలు వస్తున్నాయని వీటిపై పూర్తి నివేదిక ఇవ్వాల్సిందిగా డీఈఓతో పాటు సివిల్ సప్లై అధికారిని ఆదేశించారు. సమస్య పునరావృతం కాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఇదే సమావేశంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంపై సమీక్షించారు. సెప్టెంబర్ 15న జరిగే జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో ఆల్బెండజోల్ మాత్రలు 1 నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఎలా ఎంత మోతాదులో మందులు ఇవ్వాలో అంగన్‌వాడి, ఉపాధ్యాయులు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాల్సిందిగా వైద్యశాఖను ఆదేశించారు. ప్రతి పిల్లవాడికి డివార్మింగ్ మందు ఇచ్చే విధంగా చూడాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా సంక్షేమశాఖ అధికారిణి వెంకటలక్ష్మి, పిడిడిఆర్‌డిఓ నర్సింగ్‌రావు, డిపిఓ కృష్ణ, ఈఈ ఇంట్ర శ్రీధర్‌రావు, జడ్పీ సీఈఓ ఉషా, సిడిపిఓలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

## మాటల గారడిచే మభ్యపెట్టే కెసిఆర్‌కు తగిన బుద్ధి చెప్పాలి

-మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు
-సంక్షేమ తెలంగాణ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీతోనే సాధ్యం
-ప్రజా ప్రస్థానం యాత్రలో
వైఎస్ఆర్‌టిపి రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**లింగాల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిన ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని హామీలను విస్మరించి అన్ని వర్గాలకు మోసం చేస్తున్నారని, మాటల గారడిచే మభ్యపెట్టే కెసిఆర్‌కు ఈసారి ఓటు అనే వజ్రాయుధంతో తగిన రీతిలో బుద్ధి చెప్పాలని వైఎస్ఆర్‌టిపి వ్యవస్థాపక అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి పిలుపునిచ్చారు. వైఎస్ షర్మిల ప్రజా ప్రస్థానం పాదయాత్రకు బుధ, గురువారాలలో ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. బుధవారం మండల కేంద్రమైన లింగాల మీదుగా బల్మూరు మండల కేంద్రానికి చేరగా గురువారం వర్షంలో సైతం పాదయాత్రను కొనసాగిస్తూ అడుగడుగునా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ కొండనాగుల, సీతారామపురం మీదుగా రామాపురం గ్రామానికి చేరుకున్నారు. ఈసందర్భంగా పలుచోట్ల ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిల మాట్లాడుతూ సెప్టెంబర్ 2 నాటికి వైఎస్ఆర్ మృతిచెంది 14 ఏళ్లు అవుతున్నా ఇంకా మీ గుండెల్లో బ్రతికే ఉన్నాడని అన్నారు. ఆయన పథకాలు ఇంకా గుర్తు పెట్టుకుని మీరు చూపించే అభిమానంతో మహానేతకు మరణం లేనట్లు కనిపిస్తుందని భావోద్వేగానికి గురై వైఎస్ఆర్‌ను తలచుకుంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. పేదల ప్రజల అభిమానమే 139 రోజుల్లో 1800 కి.మీ. పాదయాత్ర పూర్తి చేసేందుకు దోహదపడిందన్నారు. ఉద్యమకారుడు కదా అని రెండుసార్లు అవకాశం ఇస్తే కెసిఆర్ మోసం చేయని వర్గం అంటూ లేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత కూడా కరువు జిల్లా పాలమూరులో సమస్యలు అభివృద్ధిపై దృష్టి సారించకుండా ప్రాజెక్టుల పేరుతో కమిషన్లు దండుకుంటున్నారని ఆరోపించారు. 8 ఏళ్ల కెసిఆర్ పాలనలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, అభివృద్ధి ఏ కోశాన జరగలేదని అన్నారు. వైఎస్ఆర్ హయాంలో వ్యవసాయానికి 30 వేల లబ్ది పథకాలు ఉండవని కాని నేడు అవన్నీ బంద్‌పెట్టి ఎకరాకు 5 వేల ఇచ్చి కోటీశ్వరులు చేశానని అంటున్నారని ఎద్దేవా చేశారు. కెసిఆర్ ఇచ్చే ఎకరాకు రూ. 5 వేలు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలకు వడ్డీలకు సరిపోవడం లేదన్నారు. బ్యాంక్‌ల వద్ద రైతులను డీ ఫాల్టర్‌లుగా మిగిల్చారన్నారు. కెసిఆర్ దిక్కుమాలిన పాలనలో రైతు 60 ఏళ్ల లోపు చనిపోవాలట, 60 ఏళ్లు దాటితే రైతులకు భీమా వర్తించదట, కౌలు రైతు రైతే కాదట అని వ్యంగ్యంగా మాట్లాడారు. నమ్మి కెసిఆర్‌కు అధికారం ఇస్తే రాష్ట్రంపై పెద్ద అప్పు మోపారని దుయ్యబట్టారు. 16 వేల కోట్ల మిగులు కోట్ల రాష్ట్రాన్ని 4 లక్షల కోట్ల అప్పులు చేసి, ఏ పథకానికి డబ్బుల లేదంటున్నారు. కనీసం పెన్షన్ ఇచ్చే దిక్కులేదని, ఇప్పుడేమో కొత్తగా 10 లక్షల మందికి పెన్షన్లు ఇస్తామంటున్నారు. కాని అప్రూవ్ అయ్యింది కేవలం 3 లక్షల మంది మాత్రమేనని అన్నారు. గత టిడిపి హయాంలో చనిపోయిన లబ్దిదారుల స్థానంలో కొత్త పెన్షన్ దారులను నమోదు చేసుకునేవారని, ఇప్పుడేమో చనిపోయిన వారి స్థానంలో కూడా కొత్తవారికి ఇవ్వడం లేదన్నారు. బంగారు తెలంగాణ అని చెప్పి మద్యం ఏరులై పారుతుందని అన్నారు. హైదరాబాద్‌లో మైనర్ బాలికమీద అత్యాచారం జరిగితే చర్యలు లేవని వాపోయారు. తెలంగాణ రాష్ట్రంలో ఆడవారిమీద హింసలు అధికమయ్యాయని, ఆడవారి మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. తెలంగాణలో సిఎం కెసిఆర్ ఆడింది ఆట, పాడింది పాటగా మారిందని, ప్రశ్నించాల్సిన ప్రతిపక్షాలు కెసిఆర్‌కు అమ్ముడుపోయారని, దీనిని నిలదీయడానికే వైఎస్ఆర్‌సిపి పెట్టానని అన్నారు. ప్రజల పక్షాన నిలిచిన తమ పార్టీని ఆశీర్వదిస్తే రాజన్న బిడ్డగా దివంగత మహానేత వైఎస్ఆర్ అందించిన ప్రజా సంక్షేమ పాలనను తిరిగి తీసుకుని వస్తానని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పార్టీ పెట్టానని, ప్రజలు ఆదరిస్తే అన్ని వర్గాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచేలా వైఎస్ఆర్ సుపరిపాలన అందిస్తూ, సంక్షేమ తెలంగాణ తీసుకుని వచ్చే సత్తా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీకే ఉందని అన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిశీలకులు శ్రీనివాస్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు గౌని నరసింహాగౌడ్, అచ్చంపేట నియోజకవర్గం కో ఆర్డినేటర్ దండు సిరి రమేష్ దంపతులు, జిల్లా ఉపాధ్యక్షులు కొందూరు చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్‌రెడ్డి, లింగాల మండల పార్టీ అధ్యక్షులు రాజేష్, సీనియర్ నాయకులు రమేష్ నాయక్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ కూలీలకు అభివాదం చేస్తున్న వైఎస్ షర్మిల



## సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం అధునాతనమైన వసతులతో కూడిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల పాలిటవరమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. చారకొండ మండలం జూపల్లి గ్రామానికి చెందిన వసంతకు మంజూరైన రూ.1,50 లక్షలు, తలకొండపల్లి మండలం గట్టిప్పలపల్లి గ్రామానికి చెందిన సుగుణమ్మకు మంజూరైన రూ.28వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందన్నారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. కార్యాక్రమంలో ఆయా మండలాల నాయకులు తదితరులు ఉన్నారు.

## 15లోపు పాఠశాలలో నిర్మాణ పనులు పూర్తి చేయాలి: గద్వాల జిల్లా కలెక్టర్

**గద్వాల సెప్టెంబర్1 ప్రభాతవార్త:** గురువారం కలెక్టరేట్ సమావేశం హాలునందు పంచాయితీ రాజ్ ఈఈ, డిఈలు, ఏఈలు, యంఈఓలతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ ... మన ఊరు మనబడి కార్య క్రమం క్రింద జిల్లాలో ఎంపికైన పాఠశాలలలో ముందుగా ఉపాధి హామీ పథకం కింద మరుగుదొడ్ల నిర్మాణం పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇప్పటి వరకు మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా సూచించిన పనులను మొదలు పెటుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దరూర్, గట్టు, గద్వాల మండలాలలోని జెడ్పి హైస్కూల్ మరుగుదొడ్లు అదనపు గదుల నిర్మా ణం పనులు చేపట్టాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో పనులు జరిగినవి ఆన లైన్ అఫ్‌లోడ్ చేయాలన్నారు. పాఠశాలకు అవసరమయ్యే త్రాగునీరు, డైనింగ్ హాలు, కంపౌండ్ వాలు, వంట గదుల నిర్మాణం మరుగుదొడ్ల నిర్మాణం కరెంట్ సరఫర పనులు సర్పంచుల సహాకరంతో వెంటనే పూర్తి చేయాలన్నారు. కస్తూర్బ పాఠశాలలో కంపౌండ్ వాలు, మరుగుదొడ్లు ఇతర సదుపాయాలు పర్యవేక్షించి పనులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో బస్తి దావఖానల ఏర్పాటు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీ హర్ష, పంచాయితీరాజ్ ఈఈ సమత, ఈడబ్ల్యూఐడిసి రామచంద్ర, జిల్లా విద్యాధికారి సిరాజుద్దీన్, డిఈలు, ఏఈలు, యంఈఓలు తదితరులుప పాల్గొన్నారు.



## మరణించిన పోలీస్ కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించిన జిల్లా ఎస్పీ

**గద్వాల సెప్టెంబర్1 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఈ. శంకర్‌గౌడ్ గత సంవత్సరం జనవరి నెలలో అక్సిడెంట్‌లో మరణించగా ఈ రోజు వారి తల్లిదండ్రులకు జిల్లా ఎస్పీ జె.రంజన్ రతన్‌కుమార్ చేతుల మీదుగా భద్రత ఎక్స్‌గ్రేషియాలో భాగంగా 8 లక్షల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... విధి నిర్వాహణలో మరణించిన పోలీస్ కుటుంబాలకు అన్ని వెళ్లల అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. వారి కుటుంబానికి రావాల్సిన మిగిలిన బెన్‌ఫిట్స్ అన్ని కూడా త్వరగా వచ్చేందుకు కృషి చేయాలని కార్యాలయ ఏఓను అదేశించారు. ఈకార్యక్రమంలో కార్యాలయ ఏఓ సతిష్ సూపరిండెంట్ నాగేందర్, కానిస్టేబుల్ తల్లిదండ్రులు మునిశ్వరమ్మ, వెంకటన్న గౌడ్ పాల్గొన్నారు.



## పేద ప్రజల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

**ఇటిక్యాల సెప్టెంబర్1 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలలో పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అర్హులైన వారికి పెంఛన్లు అందించిన మహిళ తల్లిలకు ముఖ్యమంత్రి కేసిఆర్ పెద్ద కోడుకులా గుండెల్లో నిలుస్తురని తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సహాకార సంస్థ చైర్మన్ సాయి చందు అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాంలు అన్నారు. గురువారం అలంపూర్ పట్టణంలోని అర్హులైన వారికి 216 మందికి కొత్త పెంఛన్లు మంజూరు కాగా వారికి చైర్మన్ మనోరమ్మ ఆధ్వర్యంలో చైర్మన్ సాయి చందు అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం చేతుల మీదుగా గుర్తింపు కార్డులను పంపిణి చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... దేశంలోనే ఏకైక తెలంగాణ రాష్ట్రం 2016, 3016 రూపాయల పెంఛన్ దారులకు అందిస్తున్నామని బిజెపి పాలిత రాష్టలలో ఇలాంటి పెంఛన్లు వారికి ఇవ్వడం లేదని అన్నారు. రావాలి కేసిఆర్, కావాలి కేసిఆర్ మళ్ళి గెలవాలి కేసిఆర్ అంటు గిడ్డంగుల చైర్మన్ పాటి అక్కడ ఉన్న వారందరిని ఉర్రూతలు ఊగిస్తూ ప్రసంగించారు. అంతకు ముందు సంస్థ చైర్మన్ సాయి చందు ఎమ్మెల్యే అబ్రహం జోగులాంబ అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు. అంతేకాక వడ్డెపల్లి మండల కంద్రంలో చైర్మన్ కరుణ ఆధ్వర్యంలో 422 మంది లబ్దిదారులకు కొత్తగా పెంఛన్లు మంజూరు కాగా వారికి గుర్తుంపు కార్డులను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో జోగులాంబ ఆలయ చైర్మన్ శ్రీనివాసురెడ్డి, వడ్డెపల్లి వైస్ చైర్మన్ సుజాత, వడ్డెపల్లి జెడ్పిటిసి రాజు, కౌన్సలర్‌లు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# వాడవాడలా కొలువుదీరిని గణనాథులు



దేవరకద్రలో గుండుగణపతికి పూజలు చేస్తున్న భక్తులు

**దేవరకద్ర రూరల్,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలోని ఆయా గ్రామాలలో బుధవారం రాత్రి గణనాథులు కొలువుదీరారు. ప్రతి ఏడాది వినాయ చవితి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తా_రు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఈ వేడుకలను ఆయా గ్రామాలలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో గణనాథులను ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. దేవరకద్రలోని బండగేరిలో వినాయకుడిని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. ఈ వినాయకుడిని స్థానికి టీఆర్ఎస్ యూత్ నాయకుడు చల్మారెడ్డి తన సొంత డబ్బులతో ఇప్పించారు. ఈ కార్యక్రమంలో హన్మిరెడ్డి, అయ్యపురెడ్డి, నవీన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్తానంలో కూడ వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడి మూల విగ్రహాన్ని అలంకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పూజారి హరిశంకరశర్మ, చైర్మెన్ కల్వకన్యయ్యశెట్టి తదితరులు పాల్గొన్నారు. స్థానిక పోస్టాఫీస్ దగ్గర, తీగలపుకట్ట, దళితవాడ, ఆంజనేయస్వామి, కొత్త బస్టాండు, తాయమ్మవాడ, రైల్వే స్టేషన్ తదతర ప్రాంతాలలో కూడ వినాయక ప్రతిస్థాపన కార్యక్రమాలను నిర్వహించి పూజలు నిర్వహించారు. దేవరకద్ర మండలం కౌకుంట్లలో శ్రీ చెన్నకేశవస్వామి గణేశ్ ఉత్సవాలలో భాగంగా మోదటిరోజు సర్పంచ్ స్వప్నకిషన్‌రావు దంపతులు వినాయకుడికి పత్ర్యేక పూజలు నిర్వహించారు. ప్రసాద పంపిణీ నిర్వహించారు.

**దేవరకద్రలో సహజసిద్ధ గుండుగణపతికి పూజలు:** దేవరకద్ర విద్యుత్‌సబ్‌స్టేషన్ సమీపంలో సహజసిద్దంగా కొలువుదీరిన గుండుగణపతికి(వినాయకుడికి) బుధవారం భక్తులు పూజలు నిర్వహించారు. ప్రతిఏడాది ఈ వినాయకుడికి పట్టణప్రజలు వినాయకచవితి రోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ వినాయకుడిని గతంలో ఎవరో ఓ బండరాయిపై చెక్కారు. ఇంతవరకు ఇది ఓమిస్టరీగా ఉండి పోయింది. ఈ విషయాన్ని తెలుసుకొన్న పట్టణప్రజలుగత కొన్నేళ్ళుగా వినా యక చవితి రోజుఈ వినాయకుడికి ప్రత్యేకపూజలు చేస్తున్నారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈగుండు గణపతికి సింధూరం రంగుతో ముస్తాబుచేసి పూలతో అలంకరించారు. పూజల అనంతరం ప్రసాద పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో పట్టణప్రజలు జెట్టినరసింహ్మారెడ్డి, కొండశ్రీను, బండిహన్మిరెడ్డి, మధు, శాంతి, వెంకటేశ్, రవీ ంద ర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇదే స్థలంలో వినా యకుడి దేవస్తానాన్ని ఏర్పాటు చేయాలని కొంతమంది భక్తులు ముందుకు వస్తున్నారు.



**గండీడ్,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** గండీడ్ మండల పరిధిలోని కొమిరెడ్డిపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులు గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారితీర్థప్రసాదాలు తీసుకునిస్వామి ఆశీస్సులు పొందారు. అనంతరం పీఈటి లక్ష్మణ్ మాట్లాడుతూ వినాయక చవితి ఘనంగా జరుపుకు న్నట్లు తెలిపారు. కార్యక్రమంలోవిద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఉప్పునుంతల,సెప్టెంబర్1 ప్రభాతవార్త:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం మండలంలో వినాయక చవితి పండగను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామాలలో యువకులు యువజన సంఘాల ఆధ్వర్యంలో వాడవాడల్లో గణనాథులను ప్రతిష్టించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన ఉప్పునుంతలలో గణనాథులను ఘనంగా ప్రతిష్టించారు. గ్రామనడి బొడ్డు అయిన కోటబురుజు వద్ద యువజన సంఘం ఆధ్వర్యంలో గణనాథున్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**అడ్డాకుల, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** వినాయక చవితిని పురస్కరించుకుని దేవరకద్ర నియోజకవర్గంలోని వివిద గ్రామాలలో నెలకొల్పిన గణేష్ మండపాలలో బిజెపి రాష్ట్ర నాయకులు దేవరకద్ర బాలన్న బుదవారం పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని జనసురక్ష పౌండేషన్ కార్యాలయంలో వరసిద్ది వినాయకునికి పూజలుచేశారు. ఈ కార్యక్రమంలోబిజెపినాయకులు పాల్గొన్నారు.

**మక్తల్,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** గణేష్ ఉత్సవాల్లో భాగంగా మక్తల్ పట్టణం లోని శ్రీ రాఘవేంద్ర కాలనీలో ప్రతిష్టించిన మండపంలో గురువారం మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పి. నర్సింహ్మాగౌడ్ సతీమణి, మాజీ కౌన్సిలర్ పి. ధనలక్ష్మిలు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా రాఘవేంద్ర కాలనీలో ప్రతిష్టాపన చేసే గణనాథునికి మొదటి రోజు ఆమె పూజలు నిర్వహించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. రాక్‌స్టార్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు అమృత్‌గౌడ్, రోహిత్, సాయి, కిషోర్, విక్కి, అమరేందర్‌గౌడ్, మణికంఠ, టిఆర్ఎస్ నాయకులు బిల్డర్ తాయప్ప, చందాపూర్ అశోక్‌కుమార్‌గౌడ్, బాలరాజు, కాలనీ వాసులు బాలకృష్ణమ్మ, వడ్లమణెమ్మ, తెలుగు మణెమ్మ, ఇందిరమ్మ, బాలమణి పాల్గొన్నారు.



వాసవిమాత ఆలయంలో వినాయకుడికి పూజలు చేస్తున్న భక్తులు

**పానగల్,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం రెండో రోజు భక్తులు విఘ్నేశ్వరుడికి ఘనంగా పూజలు జరిపారు. మండల పరిధిలోని చిక్కేపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి ఆవరణలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడికి మండల పరిషత్ అధ్యక్షుడు మామిళ్లపల్లి శ్రీధర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బాలస్వామి యాదవ్ లు ప్రత్యేక పూజలు చేశారు. వినాయక చవితి ఉత్సవాలను మండలంలో భక్తి శ్రద్దలతో ఎలాంటి గొడవలు లేకుండా జరుపుకోవాలని ఎంపీపీ శ్రీధర్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని పెద్దమ్మ గుడి దగ్గర ఏర్పాటు చేసిన వినాయకుడికి నిర్వాహకులు పూజలు చేపట్టారు

**జడ్చర్ల,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** జడ్చర్ల మండలంలోని ఆయా గ్రామాలలో బుధవారం రాత్రి గణనాథులు కొలువుదీరారు. ప్రతి ఏడాది వినాయ చవితి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తా_రు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఈ వేడుకలను ఆయా గ్రామాలలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆయా గ్రామాలలో గణనాథులను ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. జడ్చర్ల బాలజీ నగర్‌కాలనీ వాసులు వినాయకుడిని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం కార్యక్రమం కూడా నిర్వహించారు.

**వెల్దండ, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** వినాయక చవితి పర్వదిన వేడుకలు మండల వ్యాప్తంగా ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించు కుంటున్నారు. మండల కేంద్రంలోని శ్రీ పాండురంగనాయక దేవాలయంలో మొదటి రోజు పూజలను టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి విజయమ్మ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, వార్డు సభ్యులు కృష్ణారెడ్డి, నిర్వాహకులు వీరారెడ్డి, సుధాకర్‌రెడ్డి, కిషన్‌రావు, జంగాచారి, రాజేష్, వెంకటేష్, గోపాల్, అరుణ, శాంతమ్మతో పాటు తదితరులు ఉన్నారు.

## పెన్షన్ విద్రోహ దినోత్సవం

**గండీడ్,, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** పెన్షన్ విద్రోహ దినోత్సవం సందర్భంగా సిపిఎస్‌ను రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని గురువారం మధ్యాహ్నం భోజన విరామంలో నల్ల బ్యాడ్జీలతో చిన్నవార్వాల్ ప్రాథమిక, జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు వీరసేనగౌడ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోరు కృష్ణయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాసచారి, నర్సింలు, వెంకటయ్య, రమేష్, అంజిలయ్య, ఉమాదేవి, వెంకట్రాములు, సికిందర్, తుకారాం పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

**మక్తల్,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** సిపిఎస్ అమల్లోకి వచ్చిన సెప్టెంబర్ 1ని విద్రోహ దినంగా పాటిస్తూ మండలంలోని వివిధ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. అనంతరం స్థానిక తహసిల్దార్ రాణాప్రతాప్‌సింగ్‌కు సిపిఎస్ రద్దు కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాటా ్లడుతూ పెన్షన్ అనేది ఉద్యోగి హక్కని దానిని బిక్షగా చూడొద్దని అన్నారు. ఒక ఉద్యోగి తన పూర్తి కాలం జీవితం ప్రభుత్వం, ప్రజల సేవ కొరకు పని చేస్తాడు. కాబట్టి ప్రభుత్వం సామాజిక భద్రతలో భాగంగా వృద్ధాప్యంలో ప్రతి ఉద్యోగి గౌరవ ప్రదమైన జీవనాన్ని కొనసాగించేందుకు పెన్షన్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల జెఎసి నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నాగార్జున, గోపాల్‌రెడ్డి, రవిందర్, హైమావతి, జయశ్రీ, నాగరాజు, రాముగౌడ్, దత్తురావు, బాబు, రామాంజనేయులు, విధుం కుమార్, రాజ్‌గోపాల్, నారాయణ, గులాం రసూల్, అరుణ, పరంజ్యోతి, వనజ, కృష్ణవేణి, విజయశ్రీ, రేణుక, సుభాషిణి, మీరాబాయి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దుకు పిఆర్‌టియు తుదివరకు పోరాడుతుంది

**ఉట్కూర్,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** ఓల్డ్ పెన్షన్ స్కీం తొలగించి కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం అమలులోకి వచ్చిన రోజు సందర్భంగా గురువారం పిఆర్‌టియు రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అలాగే మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు తమ జీవితకాలం ప్రభుత్వానికి చేసిన సేవలకు గాను ఆవసన దశలో ఉద్యోగులకు అందించే తోడ్పాటు పెన్షన్ సౌకర్యం అది ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చే హక్కని కాని బిక్షగా ప్రభుత్వం భావించారాదన్నారు. రాష్ట్రంలో సిపిఎస్‌ని రద్దు చేసి ఓపిఎస్‌ను తీసుకువచ్చి తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం అని నిరూపించుకోవాలని అందుకు ప్రభుత్వంపై పిఆర్‌టియు సంఘం చివరి వరకు కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్, జిల్లా నాయకులు శ్రీనివాస్, శ్రీనివాస్ నాయక్, శేఖర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, రవి, ఖాసిం, ఫజల్, గఫార్, అబ్దుల్‌సలాం, చంద్రకళ, భ్రమరాంబ, శశిరేఖ, సునితభాయ్, శకుంతల, సునంద, రత్నయ్య, నర్సింహులు, అంబరినాథ్, కరీం, ఆనంద్, వెంకటప్ప, ఆంజనేయులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వనపర్తి టౌన్,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** వనపర్తి పట్టంలో రోడ్డు విస్తరణలో భాగంగా పాత బజారులో కాళీమాత దేవాలయం (గుడి), పాత బజారులోని మసీదు నుండి జమ్మి చెట్టు వరకు నల్ల చెరువు నుండి ముస్లిం సమాదుల వరకు ప్రధాన రోడ్డు పై అడ్డంగా ఉన్నటువంటి ఎల్‌టీ లైన్ మార్చడం స్థంభాలు పాతడం, కొత్త ఎల్‌టీ 11కెవీ లైన్ లాగడం, ఎల్‌టీ లైన్ కు ఉన్నటువంటి గృహ, వ్యాపార, పరిశ్రమ వైర్లను కొత్తగా లాగిన వైర్లను కలపడం లాంటి పనులు 2వతేదీ శుక్రవారం పనులు చేపట్టడం జరుగుతందని అడిషనల్ అసిస్టెంట్ ఇంజనీర్ టి.రాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అందువలన పాత బజార్, నల్లచెరువు ఏరియా, గాంధీనగర్, కుమ్మరి వీధి, సవరణ్ స్ట్రీట్, పోచమ్మ గుడి, చిట్యాల రోడ్డు, రాజీవ్ చౌక్, శ్వేత నగర్, ఇందిరా కాలనీ, బాలనగర్ ఏరియా, భగత్ సింగ్ నగర్, పానగల్ రోడ్డు, తిరుమలయ్య కాలనీ, మెట్టుపల్లి, నందిమల్ల గడ్డ, శంకర్ గంజ్ ఏరియాలో కొంత భాగం, హనుమాన్ టేకిడి, రాయిగడ్డ ఏరియా కొంత భాగం, జమ్మిచెట్టు ఏరియాలో విద్యుత్ సరఫరాలో శుక్రవారం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు అంతరాయం ఏర్పడుతుందని కనుక ఆ ఏరియాలో గృహ, వ్యాపార, పరిశ్రమలకు సంబందించిన వినియోగదారులు సహకరించవలసిందిగా ఏఈ రాజయ్య గౌడ్ కోరారు.

## ఐఆర్‌డిఎ కస్టమర్ పాలసీలపై బోనస్ రేట్లు పెంచాలి

**కొత్తకోట,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** ఇండియాలోనే నెంబర్ వన్ గా ఉన్న సమస్త ఎల్ఐసీ, ఐఆర్డీఎ, ఎల్ఐసీలలో కస్టమర్ పాలసీలపై బోనస్ రేటు తగ్గించాలని తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కస్టమర్ పాలసీ లోన్ లో వడ్డీరేట్లను తగ్గించాలని ప్రతి ఏజెంటుకు గ్రూపు మెడిక్లెయిన్‌ను పెంచాలని నియాపి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి

హైద రాబాద్ డివిజన్ ఉపాధ్యక్షుడు ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం వనపర్తి పట్టణ కేంద్రంలోని ఎల్ఐసీ ఆఫీసు దగ్గర వనపర్తి ఉపాధ్యక్షుడు ఎ.మన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని హైదరాబాద్ డివిజన్ ఉపాధ్యక్షుడు ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇండియాలోనే నెంబర్ వన్ గా ఉన్న ఎల్ఐసీ, ఐఆర్డీఎ వాళ్లు ఎల్ఐసీ పాలసీ దారులు కష్టపడి 16 నుంచి 20 సంవత్సరాలు ఎల్ఐసీ కి కట్టిన డబ్బులు చివరకు బోనస్ రేటు తగ్గిస్తూ పాలసీ దారునికి సరైన న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెంట్‌ల హక్కులు, పాలసీ దారుల కోసం ఎల్ఐసీ వారోత్సవాలు ఏడు రోజులు నిర్వహిస్తున్న వారోత్సవాలను పూర్తిగా బైకాట్ చేయనైనదని, శాంతి మర్గంలో పాలసీదారులకు బోనస్ రేటు పెంచాలని, పాలసీదారులకు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఏజెంట్లకు రావాల్సి అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని గ్రూప్ ఇన్సురెన్స్ పెంచాలని మెడిక్లెయిం సదుపాయాన్ని అందరి కల్పించాలని టర్మ్ ఇన్సురెన్సు అందరికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏజెంట్లతో ఎంతో కాలంగా పని చేస్తున్న సందర్భంలో వారికి గ్రాజివిటి కూడా పెంచాలని డిమాండ్ చేశారు. రోజు నిత్య నిరంతరం పాలసీదారులకు, ఏజెంట్ల వృత్తి చాలా పవిత్రమైనదని ఎన్నో వేల కుటుంబాలకు అండగా నిలించిదని, ఎల్ఐసీ కాపాడుకునే బాధ్యత మనందరి పై ఉందని అన్నారు. పాలసీదారులకు ఏజెంట్లకు రావాల్సిన హక్కుల కోసం తప్పకుండా ఉద్యమ సూకఫర్తితో ముందుకు వెళ్లి హక్కులు సాధించుకుంటామని శాంతి మార్గంలో సన్మార్గంలో గాంధేయ మార్గంలో తప్పకుండా ముందుకు వెళ్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డివిజన్ నాయకులు ఇందిరా మన్యం, సత్యనారాయణ గౌడ్, శ్యాం సుందర్ గౌడ్, కె.కృష్ణయ్య, బ్రాంచ్ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, వనపర్తి బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి ఎస్.కృష్ణ, కోశాధికారి నరసింహస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, రుద్రారెడ్డి, సాయిరెడ్డి, కృష్ణశెట్టి, రాముడు నిరంజన్, సురేష్, సూర్య నాయక్, ఎస్ఈశ్వర్, కృష్ణయ్య, శజవరాజు, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అమలు చేయాలి

### -బహుజన ప్రజాచైతన్య యాత్రలో బీఎస్పీ దేవరకద్ర నియోజకవర్గ ఇంఛార్జి బి. సంతోష్‌రెడ్డి



మాట్లాడుతున్న సంతోష్‌రెడ్డి

**చిన్నచింతకుంట,సెప్టెంబర్1 ప్రభాతవార్త:** అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని పాఠశాల భవనాలు వెంటనే నిర్మించాలని బీఎస్పీ దేవరకద్ర నియోజకవర్గ ఇంఛార్జి బి. సంతోష్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ఉంద్యాల గ్రామంలో పల్లె పల్లెకు బీఎస్పీ ప్రగతి భవన్‌కు ఆర్ఎస్‌పి అనే నినాదంతో ఇంటి ంటికి తిరుగుతూ ఏనుగు గుర్తును పరిచయం చేస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలను అమలు చేయాలని, పాఠశాల భవనాలు వెంటనే నిర్మాణాలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామంలో చాలా మందికి ఇండ్లులేక గుడిసెల్లో నివాసం ఉంటున్నారని, కనీసం టాయిలెట్లు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్లపై విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని, సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో రోడ్లు, నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలని పందుల షెడ్లు నిర్మించి గ్రామాలలో పందుల బెడద నుండి కాపాడాలని, మురుగునీటి నిల్వ గుంతలను వెంటనే పూడ్చాలని, అర్హులైన పేదలందరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని, దళితులకు దళితబంధు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ధర్నా



ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ధర్నా నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కల్వకుర్తి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని గవర్నమెంట్ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం వచ్చిన మహిళల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి వారి ప్రాణాలను హరించడం ముమ్మాటికి ప్రభుత్వ నిర్లక్ష్యమేనని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 34 మంది మహిళలు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకున్నారని, ఆపరేషన్లకు వచ్చినవారందరు హరిజన గిరిజన బలహీన వర్గాలకు చెందిన వారు కావడంతో ఒక గంటలో అందరికి ఆపరేషన్లు నిర్వహించడం వల్ల నలుగురు ప్రాణాలు కోల్పోయారని, ప్రభుత్వ వైఖరి వల్లన సంఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూసుకోవాలని, చనిపోయిన కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలని ధర్నాలో పేర్కొన్నారు. అనంతరం డీఎం హెచ్ఓ సుధాకర్‌లాల్‌కు కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, బ్లాక్ ఎస్సీసెల్ విభాగం అధ్యక్షులు శేఖర్, పట్టణ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు గోపాల్, శ్రీకాంత్, ఆంజనేయులుయాదవ్, సైదులు, అంజయ్య, అరీఫ్, ముక్తార్, మన్సూర్, మాలిక్, సుదర్శన్, అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# అంగన్వాడీ సెంటర్‌లో పోషణ మాస సంబరాలు



**శ్రీరంగాపురం,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో అంగన్వాడీ మూడవ సెంటర్ లో పోషణ మాసం సంబరాలు ఈనెల 1వ తేదీనండి 31వ తేదీ వరకు సంబరాలు జరుగుతాయని అంగన్వాడీ టీచర్ మంజుల రాణి తెలిపారు. దీనిలో భాగంగా గురువారం విహెచ్ఎస్ఎండి ప్రోగ్రాం జరిగింది, అలాగే అనిత అనే మహిళకు పసుపు కుంకుమ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వినీలరాణి కురుమయ్య మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు వరం అంగన్వాడీ కేంద్రం అని వాటి ద్వారా ప్రభుత్వం నెల నెలా పౌష్టికాహారం అందిస్తుందని అందుకే ఒక్కో కేంద్రం ఆరోగ్య నిలయం..సేవలకు అత్యాధునిక సాంకేతికతను జోడిస్తూ ప్రభుత్వం పారదర్శకంగా లబ్దిదారులకు పౌష్టికాహారం అందజేస్తుందని, సంపూర్ణ పోషక విలువలు కలిగిన తాజా ఆకుకూరలు మేలు అని సూచించారు. పప్పు దినుసులను ఎక్కువగా వాడడం వలన పోషక విలువలు వస్తాయని అన్నారు. పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే గర్భిణీ స్త్రీలు ప్రత్యేక జాగ్రత్తలు వహించాలని అన్నారు. గర్భిణీలు పౌష్టికాహారంతో పాటు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అంగన్వాడీ లో పౌష్టికాహారం తప్పనిసరిగా రోజు వచ్చి తినాలని, అలాగే ఏడు నులల నుంచి మూడు సంవత్సరాల పిల్లకి బాలామృతం, గుడ్లు, పంపిణీ చేయడం జరిగిందని. అంగ న్వాడీ టీచర్ పిల్లల బరువులు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య లీడర్ విజయలక్ష్మి, ఆశా కార్యకర్త భాగ్యలక్ష్మి, గర్భవతులు, బాలింతలు, పిల్లలు, ఆయా నాగమ్మ పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాలను తొలగించాలి

**ఖిల్లాఘనపురం,సెప్టెంబర్1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్కిమాయిన్ పల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని సర్వేనెంబర్ 4 ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న కట్టడాలను తొలగించాలని గురు వారం తహసిల్దార్ భానుప్రకాష్ కు గ్రామస్తులు వార్డు సభ్యులు రవి నాయ క్, చెన్నయ్య, కార్తీక్ విజ్ఞప్తి చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టబోతే గతంలో ఉన్న తహసిల్దార్ అడ్డుకున్నారని గుర్తు చేశారు. నేడు ప్రభుత్వ స్థలంలో ప్రైవేటు వ్యక్తికి ఇల్లు నిర్మాణం చేపడుతున్న ప్రభుత్వ అధికారులు మాత్రం నిర్లక్ష్య వైఖరితో ఉన్నారని ఆరోపించారు. సర్వే నెంబర్ 4లో గ్రామ మహిళా సమైక్య భవనాన్ని నిర్మించాలని గతంలో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులదేనని అన్నారు. ప్రభుత్వ భవనాల అవసరాలకు ప్రభుత్వ భూములు ఉపయోగకరంగా ఉండాలని వాటిని సంరక్షిస్తేనే ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని అన్నారు. అక్రమ కట్టడాలపై పలుమార్లు ఫిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. నేడు కబ్జాకు గురౌతున్న ప్రభుత్వస్థలంలో గ్రామ అవసరాలకు వినియోగించుకోవాలని గతంలో సర్పంచ్ తీర్మానం చేసినట్లు గుర్తు చేశారు. కాళీ స్థలాలను కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. అధికారులు ప్రభుత్వ స్థలాలను గుర్తించి సర్వే చేసి ప్రభుత్వ భూమిగా అందరికి తెలిసేలా బోర్డును ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ స్థలాను ఆక్రమించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

**పానగల్,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాలలో ఏర్పాటు చేసి గణపతులను నిమజ్జనం చేసే మండల కేంద్రంలోని పొలికి చెరువును గురువారం డిప్యూటీ తహసిల్దార్ చక్రపాణి, ఎస్ఐ నాగన్నలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగన్న మాట్లాడుతూ నిమజ్జనం చేసే సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుడదనే ఉద్దేశంతో చెరువు ఆవరణలో పోలీసు బందోబస్తు విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మండలంలోని గ్రామాలలో నిమజ్జనం చేసే చెరువులను గుర్తించి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగిరెడ్డి గోపాల్‌రెడ్డి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## 34వ సారి రక్తదానం చేసిన టంకరి శివప్రసాద్

**మహబూబ్‌నగర్,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** హైద్రాబాద్‌కు చెందిన శ్రీకళ అనే పేషెంట్ బోన్ మెరియాతో బాధపడుతూ హైదరాబాద్‌లో గల బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో చేరింది. వైద్య పరీక్షలు నిర్వహించిన అక్కడి వైద్యులు ఆమెకు కిమోథెరపి ఓ+పాజిటివ్ రక్తం ద్వారా చేయాలని నిర్ధారించగా విషయం తెలుసుకున్న సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టంకరి శివప్రసాద్ యాదవ్ వెంటనే స్పందించి స్వచ్ఛందంగా ముందుకువచ్చి ఓ+పాజిటివ్ రక్తదానం చేశారు. దీంతో ఇప్పటివరకు (34) సార్లు రక్తదానం చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు.

## దేశ ప్రధాని నరేంద్రమోదీ గురించి మాట్లాడే స్థాయి నిరంజన్‌రెడ్డికి లేదు

**వనపర్తి టౌన్,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** భారత ప్రధాని నరేంద్రమోదీ పై మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడిన భాషా విధానాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మంత్రి మాట్లాడిన మాటలను వ్యతిరేకిస్తూ గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ప్లకార్డ్ లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అయ్యగారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చే నిధుల పైన అసత్యాలను ప్రచారం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర పథకాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధుల గురించి ప్రజలకు నిజాలు చెప్పాలని కోరారు. రాష్ట్రంలో డబుల్‌బెడ్ రూం, వైకుంఠదామాలకు, పెన్షన్లకు, రేషన్ బియ్యానికి, మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రతి పథకానికి కేంద్రం నుండి నిధులు వచ్చాయని గుర్తు చేసుకోవాలని అన్నారు. ప్రపంచ దేశాలలోనే అగ్రనాయకుడిగా ప్రఖ్యాతి గాంచిన భారత ప్రధాని నరేంద్రమోదీ ని మంత్రి అసభ్య పదాలతో మాట్లాడిన తీరును మార్చుకోవాలని సూచించారు. మోదీ గురించి మాట్లాడే స్థాయి నిరంజన్ రెడ్డికి లేదన్నారు. వెంటనే ప్రధాన మంత్రికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే వనపర్తి నియోజకవర్గ ప్రజలు వచ్చే ఎన్నికల్లో తప్పకుండా బుద్ది చెప్తారని హెచ్చరించారు.

## వీఆర్ఎలకు రూ.10వేల ఆర్థిక సాయం

**వెల్దండ, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** వీఆర్ఎల హామీలు అమలు చేయాలని గత కొన్ని రోజులుగా వీఆర్ఎలు దీక్షలు చేపడుతున్నారు. గురువారం దీక్ష శిబిరాన్ని టీఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్‌యాదవ్‌లు వీఆర్ఎల దీక్షలకు సంఘీభావం తెలిపి వీఆర్ఎల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. సంజీవ్‌కుమార్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని వీఆర్ఎలకు మద్దతుగా రూ.10వేలను యెన్నం భూపతిరెడ్డితో కలిసి అందించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కన్వీనర్ పొనుగోటి భాస్కర్ రావు, టీఆర్ఎస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి అలీ, నాయకులు జైపాల్ నాయక్, గోపాల్‌నాయక్, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, హన్మంత్‌నాయక్, శ్రీనివాసులు, నారాయణనాయక్, ఆనంద్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## రంగసముద్రం చెరువులో పడి వ్యక్తి మృతి

**శ్రీరంగాపురం,సెప్టెంబర్1 ప్రభాతవార్త:** చెరువులో పడి వ్యక్తి అనుమానస్పదంగా మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కంబళాపూర్ గ్రామ శివారులో గల శ్రీరంగాపురం రంగ సముద్రం చెరువులో గురువారం చోటుచేసుకుంది. కంబాళాపురం గ్రామానికి చెందిన నన్నెమోని ఆనంద్ (36) సంవత్సరాలు కుటుంబ సభ్యులు ఇచ్చిన సమాచారం వివరాలు ఇలా.. రంగసముద్రంలోకి అప్పుడప్పుడు చేపలు పట్టుటకు వెళ్లే వాడు ఎప్పుడు చేపలకు వెళ్లిన తిరిగి ఉదయం 6 గంటల వరకు ఇంటికి వచ్చేవాడు బుధవారం రాత్రి 9గంటలకు చేపలు పట్టుటకు వెళ్లి తిరిగి ఉదయం 6 గంటల వరకు ఇంటికి రానందున వారి భార్య, కుటుంబ సభ్యులు వెతుకుతుండగా రంగసముద్రంలో శవమై కనిపించాడని తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆనంద్ మృతి పై అనుమానం ఉందని తన భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కేటి మల్లేష్ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు

## విఆర్ఎల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

**చిన్నచింతకుంట,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** విఆర్ఎల పట్ల తెలంగాణ ప్రభుత్వం మొండి వైఖరిని వీడాలని జిల్లా విఆర్ఎల సంఘం అధ్యక్షులు రామచంద్రయ్య కోరారు. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట విఆర్ఎలు చేపడుతున్న సమ్మె 39వ రోజుకు చేరింది. సమ్మెనుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర సీఎం కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా విఆర్ఎలకు పేస్కేల్, అర్హత కలిగిన విఆర్ఎలకు పదోన్నతి, 55 సంవత్సరాలు దాటిన విఆర్ఎల కుటుంబంలోని వారసులకు ఉద్యోగ అవకాశాలు ఇస్తామన్న హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా చంద్రబాబు హయాంలో విఆర్ఎలను రెవెన్యూశాఖ నుండి పంచాయతీరాజ్ శాఖకు బదిలీ చేస్తూ తీసుకొచ్చిన 777 జిఒకు వ్యతిరేకంగా విఆర్ఎలు ఉద్యమించి మరల యధావిధిగా రెవెన్యూ శాఖలో విధులు నిర్వహించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చామని ఆయన గుర్తు చేశారు. ఈ సమ్మెలో జిల్లా ఉపాధ్యక్షులుయాదగిరి, జిల్లా కార్యదర్శి మునీర్, జిల్లా కోశాధికారి సత్యనారాయణలు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో విఆర్ఎల సంఘం మండల అధ్యక్షులు రాములు, దేశన్న, నాగరాజు, భీమన్న, రఘు, శ్యాం, మణెమ్మ, రాజేశ్వరి, బాలమణి, మైనొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యక్రియలకు ఆర్థిక సాయం

**రాజాపూర్, సెప్టెంబర్ 1 ప్రభాత వార్త:** రాజాపూర్ మండలంలో కుచెర్కల్ గ్రామంలో మంగలి శాంతయ్య (85) అకస్మాత్తుగా మరణించారు. మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే డా.సి. లక్ష్మారెడ్డి అంత్యక్రియల ఖర్చుల కోసం కుటుంబ సభ్యులకు రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని సిఎల్ఆర్ యువసేన సభ్యుల ద్వారా అందజేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సుధారాణి ఆనంద్‌గౌడ్, వార్డు మెంబర్లు రాములు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి, శ్రీశైలం, కృష్ణయ్య, రాములు, బాలకృష్ణయ్య, వెంకటయ్య, సత్యనారాయణ, చెన్నయ్య, శేఖర్, ఆంజనేయులు, రాజు, వెంకటేష్, ఆంజనేయులు, రాజేశ్వర్, వెంకటేష్, సుధాకర్, శివ, శేఖర్, అభిజ్ఞాన్‌గౌడ్, సిఎల్ఆర్ యువసేన సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చక్రాపూర్‌లో ఉపాధ్యాయుల నిరసన



**మూసపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** మండలంలోని చక్రాపూర్ యుపిఎస్ ప్రాథమిక పాఠశాలలో సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుపిఎస్ చక్రాపూర్ ఉపాధ్యాయులు, పిఎస్ కనకాపూర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విరిగిపోయిన స్తంభం.. పట్టించుకోని విద్యుత్ అధికారులు



**అచ్చంపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** మండలంలోని నడింపల్లి గ్రామంలో పశువుల ఆసుపత్రి సమీపంలో ఉన్న ప్రహరీ గోడను గత నాలుగు నెలల క్రితం అశోక్ లేలాండ్ ఆటో ఢీకొట్టింది. కొంతభాగం గోడ ధ్వంసం కాగా ప్రమాదంలో పక్కనే ఉన్న స్తంభం పూర్తి భాగంలో విరిగిపోయి దాని లోపల ఉన్న ఇనుప చువ్వల మీద ఆధారపడి ఉంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా ఒకవేళ ఆ స్తంభం రోడ్డుపై పడితే చాలా పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉంది. హైదరాబాద్ – శ్రీశైలం ప్రధాన రహదారి పక్కనే సబ్ స్టేషన్ ఉన్నది. ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు, చాలాసార్లు ఇబ్బందులు పడుతున్నారు, విద్యుత్ డీఈ, ఏఈ మేఘనాథ్, లైన్‌మెన్ ముస్తఫాకు ప్రజలు తెలియజేశారు. అయినా విద్యుత్ అధికారులు పట్టించుకోకపోవడంచాలా విడ్డూరంగా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాలుజరగకుండా నూతనస్తంభాన్నినాటాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కొనసాగుతున్న విఆర్ఏల నిరసన

**ధరూర్ సెప్టెంబర్1 ప్రభాతవార్త:** రాష్ట్ర విఆర్ఏ జేఏసి పిలుపు మేరకు విఆర్ఏల నిరవధిక సమ్మె నేటికి 39వ రోజు కొనసాగుతున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఈరోజు మండల విఆర్ఏలకు రాష్ట్ర జేఏసి కన్వీనర్ గోవిందు హాజరైరారు. తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుగారు తేది:09.09.2020 రోజున అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతూ.. విఆర్ఓ వ్యవస్థను రద్దు చేస్తూ ఈ క్రమంలో విఆర్ఏలకు పని భారం ఎక్కువవుతుంది. అలాగే వీరు చాలీచాలని వేతనాలతో నిజాం కాలం నుండి పనిచేస్తున్నారు. కాబట్టి విఆర్ఏలకు వారు చేస్తున్న పనికి ప్రతిఫలంగా అందరికి అసెంబ్లీ సాక్షిగా విఆర్ఏలకు1. పే-స్కేల్ జి.ఓ అమలు, 2. అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు మరియు3.55సం..ల పైబడిన వారి వారసులకు ఉద్యోగం కల్పిస్తానని హామీ ఇచ్చారు. పై హామీలను (మా హక్కులను) అమలు చేయాలని 39 రోజుల సమ్మె చేయడం జరిగినది. అందుచేత రాష్ట్ర జేఏసి కన్వీనర్ గోవిందు నిరసన తెలిజేశారు. ఈ కార్యక్రమంలో మండల విఆర్ఏ అధ్యక్షులు ఆంజనేయులు, తిమ్మప్ప, శ్రీను, నాగేంద్రమ్మ, సుజాత, నరేశ్, రాము, నర్సింహులు, రాజు, రంగన్న , చిన్న రంగన్న వివిధ గ్రామాల విఆర్ఏలు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలి

● మున్సిపల్ ఛైర్మన్ బియస్ కేశవ్



**గద్వాల సెప్టెంబర్1 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో నవరంగ్ థియేటర్ సమీపంలో వెంకీస్ హెయిర్ మరియు మేన్స్ బ్యూటీ సెలూన్ షాప్‌ను మున్సిపల్ ఛైర్మన్ బియస్ కేశవ్ చేతుల మీదుగా రిబ్బన్ కట్టింగ్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ కేశవ్ మాట్లాడూతూ... యువత స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపలన్నారు. వ్యాపార రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని తమ స్థోమతకు తగ్గ వ్యాపారాలు చేపట్టి క్రమేపి తమ వ్యాపారాన్ని దినదిన అభివృద్ధి చేసుకోవాలన్నారు. స్వయంఉపాధితో జీవనం సాగించడానికి యువత ముందుకు రావడం మంచి పరిణామం అన్నారు. ఈ సందర్భంగా యువకులకు గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మరియు నా సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నాయి బ్రహ్మసేవ సంఘం జిల్లా అధ్యక్షులు భగిరథ వంశి, క్రాంతి గోపికిరణ్, విరేశ్ మరియు యుత్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫాం పంపిణీ



**శ్రీరంగాపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో ఉచిత యూనిఫాం పంపిణీ చేయడం జరిగింది. సర్పంచ్ నాగన్న మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా ఒకే రకమైన యూనిఫాంలో కనిపించాలని, ప్రభుత్వం విద్యా బలోపేతమే లక్ష్యంగా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు తెరాస ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యను బలోపేతం చేసే దిశగా ఈ తెరాస ప్రభుత్వం పని చేస్తుందని, అందులో భాగంగానే ఆంగ్ల మాధ్యమాన్ని కూడా ప్రవేశపెట్టిందని, మంచి బోధనకు చిరునామాగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి అంటే మంచిగా చదువుకోవాలి స్వశక్తితో ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల విద్యనే విద్యార్థులకు ఫౌండేషన్ గా నాలబడుతుందని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే విద్య మాత్రమే మనల్ని అనుకున్న లక్ష్యం వైపు చేర్చుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మెన్ సురేష, ఉపాధ్యాయులు నరసింహ, భరత్ కుమార్, సత్యనారాయణ, నాగమణి, సుధాకర్ చారి, చంద్రయ్య, గోవర్ధన్ గౌడ్, రజియా సుల్తానా, తిమ్మప్ప, మోహన్ గౌడ్, శ్వేత, శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మన ఊరు మన బడి పనుల పరిశీలన



**పాన్‌గల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో జరు గుతున్న అభివృద్ధి పనులను పంచాయితీరాజ్ ఏఈ సత్తయ్య గురువారం పరిశీ లించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ సింగిరెడ్డి గోపాల్‌రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈ సత్తయ్య మాట్లాడుతూ మన ఊరు మన బడికి మొదటి విడత ఎంపికైన పాఠశాలలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగు తున్నాయని తెలిపారు. ఎలాంటి నాణ్యత లోపం లేకుండా విద్యార్థులకు ఉపయో పడే విధంగా కిచెన్, డ్రైవింగ్ షెడ్ల నిర్మాణంతో పాటు ఆతర నిర్మాణ పనులను నాణ్యతతోజరిగే విధంగా ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.

# సిపిఎస్‌ను వెంటనే రద్దు చేయాలి

-పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అశ్విని చంద్రశేఖర్ -భోజన విరామసమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయుల నిరసన

**దేవరకద్ర రూరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉపాధ్యాయుల భవిష్యత్తుకు విఘాతం కల్గించే కాంట్రి బ్యూటరీ పెన్షన్ స్కీం(సిపిఎస్)ను సత్వరమే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అశ్విని చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. సెప్టెంబరు 1ని పెన్షన్ విద్రోహ దినోత్సవాన్ని పాటిస్తూ దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి ప్రభుత్వ ఉన్నత, ప్రాథమి పాఠశాలలలో గురువారం ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై భోజన సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి అశ్విని చంద్రశేఖర్ ప్రసంగించారు. దేశంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులందరికి 2004 సెప్టెంబరు 1 నుంచి సిపిఎస్‌ను వర్తింప చేశారన్నారు. ఈ విధానం ఉపాధ్యాయులందరికి ఆశనిపాతంగా మారిందన్నారు. దీనిని రద్దు చేయాలని ఏళ్ళ తరబడి ఆందోళనలు చేస్తున్న పాలకులు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. దానిని రద్దు చేసే వరకు తమ పోరాటం ఆగదన్నారు. తపస్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగుల జీవితానికి ప్రశ్నార్థకంగా మారిన సిపిఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 4వ తరగతి ఉద్యోగుల సంఘం నాయకుడు అహ్మద్‌బిన్, ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు మురళీధర్, ప్రాథమిక పాఠశాల ప్రాధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌గౌడ్, కల్పన, రజియాబేగం, చంద్రశేఖర్, ఆఫీస్ సబార్డినేట్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీపల్లి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

# రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలి

◆బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సంతోష్ కుమార్

**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న రోడ్ల విస్తరణ పనులు జరుగుతున్న క్రమంలో దెబ్బ తిన్న రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ముఖ్యంగా జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి పాతబజార్, జమ్మి చెట్టు వరకు రోడ్డు దెబ్బతిని మొత్తం గుంతలు పడడంతో కొద్దిపాటి వర్షానికి రహదారి అంతా బురదతో నిండిపోతుండడంతో ఆ రోడ్డులో ప్రయాణించే వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతన్నారని అన్నారు. ప్రధానంగా నర్సింగాయిపల్లి సమీపంలో గల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే ప్రధాన రహదారి కూడా ఇదే కావడం చికిత్స కోసం వివిధ వాహనాలలో వెళ్లే గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఈ రోడ్డులో ప్రయాణించాలంటే నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో పాటుగా మరమ్మతుల పేరుతో జిల్లా ఆసుపత్రి నుండి శంకర్ గంజ్ వరకు రోడ్డు ఒక వైపు తవ్వి నెల రోజులు కావస్తున్న పనులు మాత్రం అసంపూర్తిగానే అన్నాయని అన్నారు. వివిధ పనుల నిమిత్తం బయటకు వచ్చే వాహనదారులు, ప్రయాణికులు, గర్భిణీలు, బాలింతలు ఈ రోడ్లపై ప్రయాణించాలంటే బెంబేలెత్తిపోయే పరిస్థితి ఉందని అన్నారు. అదే విధంగా వినాయక చవితి, దసరా నవరాత్రుల ఉత్సవాల నేపథ్యంలో వివిధ ప్రాంతాల నుంచే కాకుండా పట్టణ ప్రజలు కూడా ఈ రోడ్ల పై ప్రయాణాలు కొనసాగిస్తారు కావున అధికారులు చొరవ తీసుకొని వెంటనే ఈ రహదారులపై గుంతలు లేకుండా చదును చేసి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని లేనిపక్షంలో బీజేపీ తరుపున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధులు బచ్చు రాము, పెద్దిరాజు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ అధికార ప్రతినిధి సంతోష్ కుమార్

# మన్యంకొండలో ముగిసిన శ్రావణమాస విశేష పూజలు

**దేవరకద్ర రూరల్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** జిల్లాలోని మన్యకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం శ్రావణమాస విశేష పూజా కార్యక్రమాలు ముగిసాయి. గత నెల 29న దేవస్థానంలో ఈ పూజలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నెల రోజుల పాటు స్వామివారి సన్నిధిలో శాంతిహోమం కార్యక్రమాలను పురోహితులు సాంప్రదాయరీతిలో నిర్వహించారు. ప్రతి ఏడాది దేవస్థానంలో స్వామివారి సన్నిధిలో శ్రావణమాస విశేష పూజా కార్యక్రమాలను అత్యంత ఘనంగా, సాంప్రదాయ రీతిలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ దేవస్థానంలో శ్రావణమాస విశేష పూజలు నిర్వహించారు. నెల రోజుల పాటు దేవస్థానంలో ఈ పూజలు నిర్వహించారు. అలాగే నెలలోని బుధ, గురు, శుక్ర వారాలలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ప్రతి శనివారంస్వామివారి శేషవాహనసేవ నిర్వహించారు. అలాగే దేవస్థానంలో ఏకాదశి సందర్భంగా విష్ణుసహస్రనామపారాయణం, అఖండ పారాయణం పూజా కార్యక్రమాలనునిర్వహించారు. శ్రావణపౌర్ణమి సందర్భంగా శ్రీస్వామి వారి కళ్యాణమహోత్సవం, హనుమద్దాసుల వారి 207 జయంతి అఖండ భజన, శ్రీకృష్ణ జయంతి సయంతీ సందర్భంగాఉట్ల కార్యక్రమాలను నిర్వహించారు. ఈ నెల రోజులపాటు జిల్లా నలుమూలల నండి దేవస్థానానికి కొన్ని వేలమంది భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకొని తరించారు. విశేష మాసాన్ని పురస్కరించుకొని స్వామివారిసన్నిధిలో లక్ష్మీవెంకటేశ్వరచారి టబుల్‌ట్రస్ట్ అధ్యక్షుడు యం. వెంకటసుబ్బయ్య అధ్వర్యంలో సేవాభారతి ద్వారా ప్రతి శని, సోమవారాలలో ఉదయం 10 గంటలనుండి సాయంత్రం వరకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగానే దేవస్థా నంలో శ్రావణమాసం ముగింపు సందర్భంగా నిర్వహించిన శాంతిహోమం పరిసమాప్తిని పురస్కరించుకొని పూర్ణాహు తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరిరాయకృష్ణ, ఈఓపురేందర్‌కుమార్ ,పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, సిబ్బంది సుదర్శన్‌గౌడ్, శ్రీకాంత్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానంను అమలు చేయాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

**అడ్డాకుల, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల సిపిఎస్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానంను అమలుచేయాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజస్థాన్, చత్తీస్‌ఘడ్, ఝార్ఖండ్ రాష్ట్రాలలో సిపిఎస్ విధానంను రద్దుచేసి పాత పెన్షన్ విధానంను పునరుద్దరించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 1.78 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యా యులు ఉన్నారని, సామాజిక భద్రత కోసం సిపిఎస్ విదానంను రద్దుచేసి 1980 పెన్షన్ రూల్ ప్రకారం పాత పెన్షన్ విధానమును సత్వరమే అమలు చేయాలని కోరారు. అనంతరం తహసిల్దార్ కిషన్ నాయక్‌కు వినతి పత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో టిటియు జిల్లా అధ్యక్షులు జుర్రు నారాయణ యాద్ వ్, ఆర్‌యుపిపి జిల్లా అధ్యక్షులు రాకేష్, బిటిఎ జిల్లా భాద్యులు బాలశంకర్, టిపియుఎస్ మండల అధ్యక్షులు రమేష్ గౌడ్, యుటిఎఫ్ బాధ్యులు రాములు, ప్రధానోపాధ్యాయులు ఉమాపతిరెడ్డి, రూప్ భాద్యులు బాల్‌రాం గౌడ్, పిడి అంజిలయ్య, ఉపాధ్యాయులు అరవింద్, ప్రకాష్, చెన్నయ్య, సూర్య ప్రకాష్, గౌరమ్మ, రాధిక, ఫ్లోరెన్స్, వికాయ లక్ష్మి, రమాదేవి, వింధ్యారాణి, శారద, స్వర్ణలత, పాల్గొన్నారు.

**ఖిల్లాఘనపురం, సెప్టెంబర్1 ప్రభాతవార్త:** ఉద్యోగ ఉపాధ్యాయుల్లో అభద్రతా భావంను ప్రభుత్వం పెంచి పోషిస్తుందని గురువారం మండల ఆర్‌టీయు తెలంగాణ శాఖ అధ్యక్షుడు బి.శ్రీనివాస్‌ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల పాలిట శాపంగా మారిన కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2004 సంవత్సరం తర్వాత నియామకమైన ఉద్యోగ ఉపాధ్యాయుల్లో అభద్ర తాభావం కలిగించేలా ఉన్న సీపీఎస్ విధానాన్ని మార్పు చేస్తూ ఓపీఎస్ లోకి తేవాలని ప్రభుత్వాన్ని కోరారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసే వరకు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడంలో పీఆర్‌టీయు తెలంగాణశాఖ పోరాటాన్ని ఉదృతం చేస్తుందని అన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని భోజన విరామ సమ యంలో నల్ల బ్యాడ్జీలతో విధులు నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ భాను ప్రకాష్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయు తెలం గాణ శాఖ మండల జనరల్ సెక్రటరీ నాగశేషయ్య, ప్రాథమిక సభ్యులు లక్ష్మారెడ్డి, కృష్ణమోహన్, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హీరాలాల్, సాయన్న, వెంకటేష్, విద్యారాని, త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.



## బిఎస్పీ నాయకుల అరెస్టు

**గద్వాల క్రైమ్ సెప్టెంబర్1 ప్రభాతవార్త:** ఇంకెన్నాళ్లు ఈ అరాచక పాలన పేద ప్రజలను పోట్టిన పెట్టుకున్న వైద్యశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి. ఇలాంటి నిర్లక్ష్యం వైఖరి వహిస్తున్న ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలి. బీఎస్పీ నాయకులను ఇలా ముందస్తు అరెస్టు చేయడం నిరంకుశ పాలకుల భయానికి ఇది నిదర్శనం. అలంపూర్ నియోజకవర్గం ఐట పట్టణ కేంద్రంలో ఇబ్రహీం పట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో నలుగురు మహిళలు ఆపరేషన్ ఫెయిల్ అయి చనిపోయిన సంఘటనకు నిరసన తెలుపుటకు బిఎస్పీ నాయకులు సిద్ధమవుతుండగా ముందుస్తుగా పసిగట్టిన పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని వారిని అరాచకంగా అరెస్టు చేశారు. ప్రజల హక్కుల కోసం పోరాడడానికి అవినీతి పాలనపై ప్రశ్నించడానికి కూడా హక్కు లేకుండా చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిగ్గుచేటు ఇంతటి దారుణమైన మరణాలు సంభవిస్తున్న వైద్యశాఖ మంత్రి ఇంతవరకు స్పందించకపోవడం ముఖ్యమంత్రి స్పందించకపోవడం ఈ అరాచక పాలనకు నిదర్శనం. బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచితమైన వైద్యం అద్భుతంగా అందిస్తాం. మీ యొక్క అరెస్టులతో బహుజన ఉద్యమాన్ని ఆపలేరు ఇంకా వెయ్యంతలుగా ఉప్పొంగి ప్రజలకై పోరాడుతుంది. అరెస్టు అయిన వారిలో జోగులాంబ గద్వాల జిల్లా ఇంచార్జి కేశవ్‌రావు, గద్వాల నియోజకవర్గం అధ్యక్షులు ఎస్. రాజు, ఐజ పట్టణ సెక్రటరీ హనుమన్న (లడ్డన్న), చిన్న మహేందర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



బిఎస్పీ నాయకులను అరెస్టు చేసిన దృశ్యం

## పెబ్బేరు మొబైల్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



అధ్యక్షుడిగా ఎన్నికైన వడ్డే రమేష్

**పెబ్బేరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని మొబైల్ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా గురువారం ఎన్నికయ్యింది. అధ్యక్షులుగా ఎయిర్టెల్ మహేష్, నాగశేషి, ఎల్లారెడ్డి, గోపాల కృష్ణ, దిలీప్ రెడ్డి, నూతన అధ్యక్షుడిగా వడ్డె రమేష్, ఉపాధ్యక్షుడిగా తొండ ఆంజనేయులు, కె.శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా గౌసు ద్దీన్, కోశాధికారి బాలిశెట్టి, సలహాదారులుగా జాఫర్ ముజ్జు షఫీ, సూర్య బాబు, ప్రచార కార్యదర్శి కటికల భాస్క్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొబైల్ షాప్‌లో యజమాన్యాలు పాల్గొనడం జరిగింది.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



**రాజాపూర్, సెప్టెంబర్1 ప్రభాతవార్త:** రాజాపూర్ మండలంలోని కుచ్చర్కల్ గ్రామానికి చెందిన మంగలి శాంతయ్య (85) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిజెపినాయకురాలు బాలత్రిపురసుందరి (బిటిఎస్) ఫౌండేషన్ ద్వారా వారి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని బిజెపి పార్టీ నాయకుల చేత అందజేశారు. కార్యక్రమంలో అరుణ్‌రెడ్డి, శ్రీశైలం, ఉదయ్‌కుమార్‌గౌడ్, వెంకటేష్, పవన్, ఆంజనేయులు, రాఘవేందర్‌గౌడ్, సురేష్, వాసుదేవచారి, వెంకటయ్య, కృష్ణ, రాజేశ్వర్, బాలమల్లయ్య, మంగలి వెంకటేష్, నవీన్‌గౌడ్, వేణుగౌడ్, నితిన్‌రెడ్డి, కార్తీక్‌రెడ్డి, తరుణ్‌రెడ్డి, నాగబాబురెడ్డి, ఆంజనేయులు, శ్రీకాంత్, వెంకటయ్య, బాలకిష్టయ్య, శేఖర్, సుధాకర్, శివరాజ్, మహేష్, గ్రామస్తులు, బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## టీఆర్‌వీఎస్ లోగోను ఆవిష్కరించిన మంత్రి




**ఖిల్లాఘనపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి (టీఆర్‌వీఎస్)లోగోను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, సంఘం వ్యవస్థాప కులు రాజేందర్ తుదుం, జాతీయ ఉపాధ్యక్షుడు గజ్జె పైడీ, రాష్ట్ర అధ్యక్షుడు దైనంపల్లి మల్లికార్జున్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బెస్త దస్తగిరి లతో కలిసి లోగోను మంత్రి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం వికలాంగులకు అండగా నిలుస్తుందని దేశంలోనే ఎక్కడాలేని విధంగా ఈ రాష్ట్రంలో ఐదు లక్షల మంది వికలాంగులకు పింఛన్లు అందించి గౌరవ జీవనం కొనసాగేలా చేస్తుందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం కేవలం రూ.300 ఇస్తూ ఉన్న పింఛన్లే తీసేయాలని కుట్రలు మానుకోవాలని హితవు పలికారు. వికలాంగులు ఐక్యంగా ఉండి రాష్ట్ర ప్రభుత్వానికి అండగా నిలవాలని అన్నారు. ఇతర అన్ని వికలాంగుల సంఘాలను ఐక్యం చేసి ఒకే తాటిపైకి తీసుకువచ్చే విధంగా తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి కృషి చేయాలని సంఘం నాయకులను కోరారు.

## గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో ప్రొ॥ జయశంకర్ విశ్వవిద్యాలయ విద్యార్థులు



రైతులతో మాట్లాడుతున్న విద్యార్థులు

**మూసాపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** మండలంలోని వేముల గ్రామంలో తెలంగాణ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్‌కి చెందిన బీఎస్సీ వ్యవసాయ డిగ్రీ కోర్సు చేసే విద్యార్థులు ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ డా. ఎ. రామకృష్ణ బాబు, డా. పి. అర్చన ఆధ్వర్యంలో కార్యక్రమం జరుగుతుంది. నాలుగు నెలలపాటు గ్రామంలో ఉంటూ గ్రామరైతుల వ్యవసాయ పద్ధతులను పరిశీలిస్తూ వారికి కొత్త పద్ధతిలో వ్యవసాయం చేయడాన్ని ప్రోత్సహిస్తారు. కార్యక్రమంలో భాగంగా ఐదుగురు విద్యార్థులకు ఈ గ్రామంలో ఉన్న రైతులను ప్రతిరోజు ఐదుగురిని ఎంచుకుని ఆ రైతు వేసిన పంట పెరుగుదలను గమనించాలి. ఈ ప్రక్రియలో విద్యార్థులు రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారంపై అవగాహన కల్పిస్తారు. విద్యార్థులు గ్రామ ప్రజలను కలిసి వారి గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకుని పరిశీలించి వాటిని నియంత్రించడానికి సూచనలు ఇస్తారు. ఇందులో సరైన సమాచారం పొందడానికి వీలుగా కిసాన్ సారథి అనే డిజిటల్ ప్లాట్‌ఫారంను రైతులకు అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమానికి బీఎస్సీ వ్యవసాయ డిగ్రీ చేసే విద్యార్థులు గ్రామంలో వచ్చి వారు నేర్చుకున్న విషయాలను రైతులకు తెలియజేసిరైతుల నుంచి ప్రాక్టికల్‌గా కొన్ని విషయాలు తెలుసుకుంటున్నారు.

## నేడు ఎమ్మెల్యే ఆల రాక

**దేవరకద్ర రూరల్, సెప్టెంబరు1, ప్రభాతవార్త:** దేవరకద్రకు శుక్రవారం పలు కార్యక్రమాలలో పాల్గొనడానికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి వస్తున్నట్లు యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆ రోజు స్థానిక యంపీడీఓ కార్యాలయం వద్ద సాయంత్రం 4లకు పట్టణానికి నూతనంగా మంజూరైన ఆసరా ఫించన్లు, ఆయా గ్రామాల లబ్దిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేస్తారని ఆమె తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని యంపీపీ కోరారు.

## ఎమ్మెల్యేకు ఘన సన్మానం

**గద్వాల సెప్టెంబర్1 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప గారు మరోక రెండు సంవత్సరాల పదవి కాలం పోడిగించినందుకు సందర్భంగా ఎమ్మెల్యేను గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్పని శాలువతో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గారు మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి నాకు మరోక సారి అవకాశం కల్పించినందుకు టిఆర్ఎస్ పార్టీకి, కేసిఆర్‌కి, గద్వాల ఎమ్మెల్యేకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబూ రామన్ గౌడ్, కౌన్సిలర్ మురళి, సర్పంచు శ్రీను, తెరాస పార్టీ నాయకులు, శేషంపల్లినర్సింహులు, నాయకులు, వివి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అపసవ్యదిశలో వెళ్తే జరిమానా తప్పదు



జరిమానాలను విధిస్తున్న ట్రాఫిక్ ఎస్సై

**గద్వాల సెప్టెంబర్1 ప్రభాతవార్త:** వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని రహదారులపై అపసవ్య దిశలో (రాంగ్‌రూట్) వస్తే వారికి అపరాధ రుసుమను భారీగా విధిస్తామని గద్వాల ట్రాఫిక్ ఎస్సై విజయ్ భాస్కర్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌక్ , అంబేద్కర్ చౌక్, రాజీవ్ మార్గ్, గాంధీచౌక్, వైయస్సార్ చౌక్‌లో తదితర ప్రాంతాల వద్ద ట్రాఫిక్ పోలీసులు అపసవ్యదిశలో వచ్చే వాహనాలను గుర్తించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. పట్టుబడ్డ వారికి జరిమానాలు విధించారు. రాంగ్‌రూట్‌లో వచ్చేవారిపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది శివ కుమార్, బలరాం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు రూటు మార్చాలని డీఎంకు వినతి

**శ్రీరంగాపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** మండల కేంద్రం మీదుగా ఇప్పుడు నడుస్తున్న ఆర్టీసీ బస్సు వనపర్తి నుంచి బుసిరెడ్డిపల్లి మీదుగా పెబ్బేరు వెళ్లే బస్సును బుసిరెడ్డిపల్లి నుంచి మండల పరిధిలోని పునరావస గ్రామమైన నాగరాల మూడవ సెంటర్, నాగరాల రెండవ సెంటర్, కంబళాపూర్ తాండా, కంబళాపూర్ మీదుగా పెబ్బేరు దాకా వెళ్లి మళ్లీ అదే దారిలో బుసిరెడ్డిపల్లి వెళ్లి అటు నుంచి వనపర్తి వచ్చే విధంగా పొడగాలించాలని వనపర్తి ఆర్టీసీ డీఎం ను కోరడం జరిగిందనీ దాదాపు 2014 నుండి కొత్త గ్రామాలలో ఇల్లు కట్టుకొని ఉన్న ప్రజలు విద్య, వైద్యం, నిత్యవసర సరుకులకు దూరంగా రవాణా లేకపోవడం వల్ల జీవనం ఇబ్బందిగా కొనసాగిస్తున్నారని దానివల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కనీసం రేషన్ సరుకులకు దూరంగా రవాణా లేకపోవడం వల్ల జీవనం ఇబ్బందిగా కొనసాగిస్తున్నారని ఆర్టీసీ అధికారుల దృష్టికి తెచ్చి సమస్యను విన్నవించడం జరిగిందని జడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, శివనారాయణ, ఆంజనేయులు, వెంకటరామిరెడ్డి, తిరుపతిరెడ్డి, నరసింహ పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న జడ్పీటీసీ

## సీపీఎస్ రద్దు చేయాలని పీఆర్‌టీయు వినతి



**భూత్పూర్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) పథకాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ గురువారం పీఆర్‌టీయు మండల అధ్యక్షుడు యాదయ్య, ప్రధాన కార్యదర్శులు రఘురామ్‌రెడ్డి, సత్తూరు బాల్‌రాజ్‌గౌడ్, స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ రాజశేఖర్‌గౌడ్, వైస్‌ప్రెసిడెంట్ కొప్పులయాదయ్యతో పాటు ఇతర ఉపాధ్యాయులు స్థానిక తహసిల్దార్ చెన్నకిష్టన్నకు వినతిపత్రం సమర్పించారు.

**గోపాల్‌పేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** సీపీఎస్ కొత్త విధానాన్ని రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాలు గురువారం తహసిల్దార్ సునితకు వినతిపత్రాన్ని అందజేశారు. సెప్టెంబర్ 1 పెన్షన్ ఉద్యోగ దినాన్ని పురస్కరించుకొని పీఆర్‌టీయు టీఎస్ ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహ దినంగా నిరసన వ్యక్తం చేశారు. సీపీఎస్ పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు యాదగిరి, హరీద్, పరమేశ్వరాచారి, మధన్‌మోహన్ రాజు, భీముడు, విజయలక్ష్మి, మురళీధర్ రెడ్డి, పరమేశ్వరాచారి, అర్జున్, గణపతి, సంధ్య, రమేష్, వెంకటేష్, ధర్మరాజు, సరోజ లు ఉన్నారు.

**గండీడ్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** సిపిఎస్ కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, పాత పెన్షన్ అమలు చేయాలని కోరుతూ గండీడ్ మండల తహసిల్దార్ జ్యోతికి తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం తరపున మెమోరాండం సమర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హీరాలాల్ రాథోడ్, గండీడ్ మండల శాఖ అధ్యక్షుడు రవిందర్ నాయక్, ఉపాధ్యక్షులు గేమ్యానాయక్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

**మన్ననూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సిపిఎస్) వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర నష్టాలు కలగజేస్తున్నందున ఈ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని (ఓపిఎస్)ను పునరుద్ధరించాలని ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (పిఆర్‌టియు టిఎస్) అమ్రాబాద్ మండలశాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలుల ధరించి నిరసన తెలిపారు. మధ్యాహ్న సమయంలో అమ్రాబాద్ మండల తహసిల్దార్‌కు మెమోరాండం సమర్పించినట్లు పిఆర్‌టియుటిఎస్ అమ్రాబాద్ మండల అధ్యక్షులు కె. తుకారాం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు మల్లికార్జున్‌రావు, గోవిందు, అనిల్‌కుమార్, జైపాల్‌నాయక్, శంకర్, వెంకటయ్య, రమేష్, ఉమాశంకర్‌గౌడ్, కృష్ణయ్య, రమాదేవి, మల్లీశ్వరి, జ్యోతి, కృష్ణవేణి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**వెల్దండ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి జిల్లా జనరల్ సెక్రటరి సురేందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు వెంకట్‌రెడ్డిల ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఎన్నిసార్లు విన్నవించుకున్న పరిష్కరించడం లేదంటూ, 2004 సెప్టెంబర్ 1 నుంచి ప్రవేశ పెట్టిన నూతన పెన్షన్ విధానం చాలా ఇబ్బందికరంగా ఉందని, దీని వల్ల ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, సామాజిక ఆర్థిక భద్రత కోల్పోయి ఉద్యోగులు తీవ్ర ఆందోళనల్లో పనిచేస్తున్నారన్నారు. గత 7 సంవత్సరాలుగా సీపీఎస్ రద్ధుకై వివిధ మార్గాల ద్వారా ప్రభుత్వానికి ఆందోళనలు తెలియజేస్తున్నామని, సీపీఎస్ రద్ధుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. వినతి పత్రం అందించిన వారిలో జనరల్ సెక్రటరి శ్రీనివాస్‌రెడ్డి, స్వామి, సైదులు, పర్వతాలు, సంతోష, సంగీత, ప్రసన్న, జ్యోతి, గీత, రాజేందర్‌రెడ్డి, జగన్, ఉమాదేవి, మోహన్‌లాల్, ఆంజనేయులుతో పాటు తదితరులు ఉన్నారు.

**చిన్నచింతకుంట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** ఉద్యోగులు, ఉపాధ్యాయుల కుటుంబాల సామాజిక భద్రతపై తీవ్రమైన ప్రభావం చూసే సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని పిఆర్‌టియుటిఎస్ మండల అధ్యక్షులు జి. సుధాకర్‌రెడ్డి, యుటిఎఫ్ మండల అధ్యక్షులు జయంతి డిమాండ్ చేశారు. విరామ సమయంలో నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయులందరు ముక్త కంఠంతో సిపిఎస్ విధానాన్ని రద్దుకై నినదించారని ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన పిఎఫ్ ఆర్డీఏ చట్టం రద్దు చేయాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆ చట్టం నుండి వైదొలగాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిఆర్‌టియు, యుటిఎఫ్ నాయకులు గోపాల్, లక్ష్మీకాంత్, అరుణ, చెన్నప్ప, విజయ్‌కుమార్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై విచారణ

**పాన్‌గల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రేమొద్దుల, కెతెపల్లి, దొండాయిపల్లి, తెల్లరాళ్లపల్లి తాండాలో వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై గురువారం అధికారుల బృందం విచారణ చేపట్టారు. ఓడీఎస్‌గా గుర్తింపు చెందిన గ్రామాలలో గతంలో లబ్దిదారులు నిర్మించుకున్న మరుగుదొడ్లను ఎంత మేరకు వాడుకుంటున్నారనే దానిపై విచారణ చేపట్టేందుకు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, ఎంపీడీఓ, ఎంపీఓ, ఏపీఓ స్థాయి అధికారులను సభ్యులుగా నియమించారు. విచారణ కమిటీలో వీపనగండ్ల, చిన్నంబావి, పెద్దమందడి, రేవెల్లి ఎంపీడీఓ లు కతలప్ప, రవి నారాయణ, అఫ్జల్, సుజాత తదితరులు గ్రామాలలో పర్యటించి విచారణ చేపట్టారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## 4న ఉమ్మడి జిల్లా యోగాసన క్రీడా ఎంపికలు

**మహబూబ్‌నగర్ టౌన్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** ఈ నెల 4న జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మరియు జిల్లా ఒలంపిక్ సంఘంచేత గుర్తింపు పొందిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా యోగా సంఘం ఆధ్వర్యంలో స్థానిక టీఎన్‌జీఓ సమావేశ మందిరంలో ఉదయం 9 గంటలకు యోగా క్రీడా ఎంపికలు నిర్వహిస్తున్నామని జిల్లా యోగా సంఘం అధ్యక్ష కార్యదర్శులు కే.రాములు, ఆర్.బాలరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌జూనియర్ విభాగంలో 8-10, 10-12 సంవత్సరాలు, జూనియర్స్ విభాగంలో 12-14, 14-16, 16-18 సంవత్సరాల మధ్య, సీనియర్స్ విభాగంలో 18-21, 21-25, 25-30, 30-35, 35-45 సంవత్సరాలతోపాటు 45 సంవత్సరాల వయస్సు పైబడిన స్త్రీ పురుషులు పాల్గొన వచ్చని తెలిపారు. పోటీల్లో పాల్గొన దలిచిన క్రీడాకారులు వారి వయస్సు నిర్ధారణ పత్రం, ఆధార్‌కార్డుతఆఓ హాజరు కావాలని, ఇతర వివరాలకు పీఈటీ జ్యోతి సెల్ నెంబర్ 9177252541 ను సంప్రదించాలని తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికయినవారు ఈ నెల 9 నుండి 11 వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన వారు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేయబడతారని ప్రకటనలో పేర్కొన్నారు.

## మానవత్వం చాటుకున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

**దేవరకద్ర, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని స్థానిక హరిజనవాడలో గత పదిరోజుల క్రితం చిన్నారి తల్లి ఎద్దుల మహేశ్వరి అనారోగ్యంతో మరణించింది. వారి కుటుంబ పరిస్థితి బాగోలేకపోవడంతో వారి కుటుంబంలో మహేశ్వరి అక్క, వృద్ధురాలు మిగిలారు. మహేశ్వరి తల్లిదండ్రులు మహేశ్వరి చిన్నతనంలోనే మరణించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేకపోవడంతో విషయం తెలుసుకున్న కొందరు తమవంతు సహాయం చేస్తున్నారు. అందులో భాగంగానే గురువారం మేమున్నామంటూ దేవరకద్ర గ్రామ పంచాయతీలో పనిచేసే సిబ్బంది ముందుకు వచ్చి తమవంతు సహాయంగా రూ. 10 వేల ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీలో పనిచేసే కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికి పెన్షన్లు ఇవ్వాల్సిందే : బిజెపి డిమాండ్

**పెంట్లవెల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెన్షన్లు ఇవ్వడంలో అలసత్వం వహించడం కారణంగా పెన్షన్ కోసం దరఖాస్తు దారుల సంఖ్య విపరీతంగా పెరిగింది. కేవలం పెంట్లవెల్లి మండలంలోనే వేలల్లో వృద్ధాప్య, వితంతు, వికలాంగులు దరఖాస్తులు చేసుకున్నారు. ఎన్నికల జిమ్మిక్కులో భాగంగా ఈ మధ్య మంజూరు చేసిన పెన్షన్లు కంటితుడుపు చర్యగా కొన్ని మంజూరు చేసి చాలావరకు పెండింగ్‌లో పెట్టారు. దీని ఫలితంగా వయసు మీద పడి పెన్షన్ రానివారంతా ఎంపిడిఓ కార్యాలయం ముందు, అధికార పార్టీ నాయకుల ఇండ్ల ముందు పడిగాపులు కాస్తున్నారు. పెండింగ్‌లో ఉన్న పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని, కొత్త పెన్షన్ దరఖాస్తులకు సమయం ఇవ్వాలని కోరుతూ గురువారం ఎంపిడిఓకు బిజెపి నాయకులు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా అధ్యక్షులు మూలె భరత్‌చం ద్ర, మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఖలీల్, మండల అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మూలె వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు ద్యారంగుల విష్ణు, అభినయి పాల్గొన్నారు.

## కీ.శే.ఈర్ల మల్లేష్ కుటుంబానికి ఆర్థిక సాయం

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గం, అడ్డాకల్ గ్రామ వాస్తవ్యులు కీ.శే. ఈర్ల మల్లేష్ అకాల మరణం చెందారు. ఇటీవలే వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జనసురక్ష ఫౌండేషన్ అధ్యక్షులు దేవరకద్ర బాలన్న (బిజెపి రాష్ట్ర నాయకులు) ఇంటి పెద్దని కోల్పోయి, దయనీయమైన స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి జనసురక్ష ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం చేస్తామని హామీ ఇవ్వగా, గురువారం జనసురక్ష కార్యాలయంలో ఫౌండేషన్ సభ్యులు అంజన్, రమేష్, వినోద్, శివసగర ద్వారా రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని కీ.శే. మల్లేష్ అన్న బుచ్చన్నకు అందజేశారు.

## కౌన్సిలర్ కుటుంబాన్ని పరామర్శించిన జీయాగూడ అధ్యక్షులు

**వెల్దండ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** ఆమనగల్లు మున్సిపాలిటి 8వ వార్డు కౌన్సిలర్ బైకాని యాదమ్మ భర్త శ్రీశైలంయాదవ్ ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న శ్రీశైలంయాదవ్‌ను జీయాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్యయాదవ్ కౌన్సిలర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆంజనేయులు, మల్లేష్‌యాదవ్, కొండలుయాదవ్, రమేష్‌యాదవ్, నర్సింహ్మాయాదవ్, లవకుశయాదవ్ ఉన్నారు.

## రాష్ట్ర గిడ్డంగుల సహకార సంఘం చైర్మన్‌కు ఎమ్మెల్యే సన్మానం

**ఇటిక్యాల సెప్టెంబర్1 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సహకార సంఘం చైర్మన్ సాయి చందు జోగులాంబ అమ్మవారి దర్శనం ఈ సందర్బంగా అలంపూర్ చేరుకోవడంతో అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయి చందు అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం పూల బొకే ఇచ్చి స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి జెడ్పిటిసి రాజు, కురువ పల్లయ్య, గుమ్మ గోవర్ధన్, రమణ, తదితరులు ఉన్నారు.

## ఘనంగా పీఏసీఎస్ వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్ జన్మదిన వేడుకలు

**వెల్దండ, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** సింగిల్‌విండో వైస్ చైర్మన్ వావిళ్ల సంజీవ్‌కుమార్‌యాదవ్ జన్మదిన వేడుకలను టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. సంజీవ్‌కుమార్ జన్మదిన వేడుకలకు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి శాలువాలతో సన్మానించి ఆయనచే కేక్ కట్ చేయించి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సంజీవ్‌కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలను నిర్వహించి కేక్ తినిపించి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌తో పాటు పలువురు టీఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. సంజీవ్‌కుమార్‌కు జన్మదిన వేడుకలు తెలిపిన వారిలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, ఎంపీపీ విజయ జైపాల్‌నాయక్, మాజీ ఎంపీపీ జయప్రకాష్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ భాస్కర్‌రావు, సర్పంచ్ రామకృష్ణ, మైసయ్య, టీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అలీ, రాధకిషన్‌గౌడ్, నారాయణనాయక్, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జంగిలి యాదగిరి, బాబా, గోపాల్‌నాయక్, రాజశేఖర్, రాజుయాదవ్, ఆనంద్, బాలరాజు, శ్రీను, లక్ష్మణ్‌నాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

# ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న మన్యంకొండ

**● మన్యంకొండలో పర్యాటకులు, భక్తుల కోసం బడ్జెట్ హోటల్: రాష్ట్ర పర్యాటక, ఆబ్కారి శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్**



మన్యంకొండలో హోటల్‌కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి

**దేవరకద్ర రూరల్, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న, తెలంగాణ తిరుపతిగా భాసిల్లుతున్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద దాదాపు రూ.15 కోట్లతో పర్యాటకులు, భక్తులకోసం ఓ బడ్జెట్‌హోటల్ ఏర్పాటు చేస్తున్నట్లు పర్యాటకశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. దీనికి గాను బడ్జెట్‌హోటల్ ఏర్పాటుకు మన్యంకొండ వద్ద సంబందిత పర్యాటకశాఖ అధికారులు, దేవస్థానం చైర్మెన్, అధికారులతో కలసి బుదవారం మంత్రి స్థల పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా మంత్రి విలేకరులతో మాట్లాడారు. ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న మన్యంకొండ వద్ద పర్యాటక శాఖ అధ్వర్యంలో దేవస్థానం దిగువకొండ వద్ద నున్న శ్రీ అలివేలుమంగతాయారు దేవస్థానం సమీపంలో, రాయచూర్ అంతర్రాష్ట్ర రహదారి పక్కన అధునాతన హంగులతో ఈ హోటల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. దీనికి గాను ప్రభుత్వం నిధులను కూడ మంజూరు చేయడం జరిగిందన్నారు. అవసరమైతే ఇంకా అదనంగా కూడ ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుందన్నారు. దాదాపు 5 ఎకరాలలో ఈ హోటల్‌ను నిర్మిస్తామన్నారు. స్థల సేకరణ చేసిత్వరలో హోటల్ నిర్మాణ పనులను చేపడుతామన్నారు. హోటల్‌లో ఫంక్షన్‌హోల్, ఏసి గదులు, హోల్‌ను ఏర్పాటుచేస్తామన్నారు. అంతేగాకుండా ఇదివరకే దేవస్థాన తేరుమైదానం సమీపంలో భక్తులకోసం 18 గదులను ఏర్పాటు చేసున్నామన్నారు. వీటి స్లాబు పనులు కూడ పూర్తి కావడం జరిగిందన్నారు. త్వరలో ఫ్లోరింగ్ పనులను ప్రారంభిస్తున్నామన్నారు. అలాగే దిగువకొండ వద్ద నిరుపేదలు వివాహాలు చేసుకోవడానికి పెద్ద హాల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే ఓ ఏసి హాల్ పనులు కూడ ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. అలాగే ప్రతి రోజు కృష్ణాజలాలు మన్యంకొండ కోనేరులో పడేలా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. అంతేగాకుండా మన్యంకొండలో ఓ స్టార్ హోటల్ కూడ ఉండాలన్న ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. మన్యంకొండ పుణ్యక్షేత్రాన్ని ఓ మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశ్యంతో ఈ పనులన్నిటిని దేవస్థానం వద్ద చేపడుతున్నామన్నారు. కొన్ని వందల ఏళ్ళ చరిత్ర గల మన్యంకొండ దేవస్థానాన్ని అన్ని హంగులతో తీర్యిదిద్దాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. దేవస్థానం అభివృద్ధికి నిదులను మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ఈ సందర్బంగా మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్బంగా దేవస్థానం పరిసరాలలో హోటల్ నిర్మాణం చేపట్టడానికి మంత్రి పలు చోట్ల స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ రాజేశ్వర్‌గౌడ్, దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, ఈఓ పురేందర్‌కుమార్, నాయకులు అంజనేయులు, మల్లు నరసింహ్మారెడ్డి, దేవేందర్‌రెడ్డి, వెంకట స్వామి, పాలకమండలి సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, దేవస్థానం పర్యవేక్షకుడు నిత్యానందచారి పాల్గొన్నారు.

**మంత్రికి చైర్మన్, ఈఓ కృతజ్ఞతలు:** మన్యం కొండ దేవస్థానాన్ని అభివృద్ధి చేయడానికి పరితపిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు బుధవారం దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, ఈఓ పురేందర్‌కుమార్, పాలకమండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మన్యంకొండ వద్ద హోటల్ ఏర్పాటుచేయడానికి స్థల పరిశీలన చేయడానికి వచ్చిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ రాజేశ్వర్‌గౌడ్‌ను వారు కలసి శాలువాలతో సత్కరించారు.

# ప్రజారోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

**● జెడ్పీచైర్మన్ పద్మావతి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి**



మార్చురీ వెయిటింగ్ హాల్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి కోట్లాది రూ॥ల నిధులు కేటాయించి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీచైర్మన్ పద్మావతిలు అన్నారు. గురువారం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రిలో టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ నిధులతో రూ.31లక్షలతో నూతనంగా నిర్మించిన మార్చురీ వెయిటింగ్ హాల్, రూ.6లక్షలతో యోగా సెంటర్ రూ.3.5లక్షలతో రక్త నిల్వ కేంద్రాలను ప్రారంభించారు. నిమిషానికి 5వేల లీటర్ల కేపాసిటి పీఎస్ ఏ ఆక్సిజన్ ప్లాంటుకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీచైర్మన్ పద్మావతి, జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎద్మ సత్యంలు శంకుస్థాపన పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కోట్ల రూపాయలతో ప్రభుత్వాసుపత్రుల్లో ఆరోగ్య ప్రాథమిక కేంద్రాలు, బస్తి దవాఖానాలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నారని, వైద్య రంగంలో తెలంగాణ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని, ప్రభుత్వాసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు కల్పించేందుకు అత్యాధునిక యంత్ర పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కొని ప్రజలకు అండగా నిలిచిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. ఆరోగ్యవంతమైన తెలంగాణ లక్ష్యంగా సీఎం కేసీఆర్ వైద్య రంగానికి అధిక నిధులు కేటాయిస్తూ ప్రాధాన్యతనిస్తున్నారని, నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు సర్కార్ దవాఖానాలను కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా తీర్చిదిద్దుతుందన్నారు. అంతకు ముందు ఆసుపత్రులో పలు కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జెడ్పీ చైర్ పర్సన్‌లకు ఆసుపత్రి వైద్యులు పూల మొక్కలు అందించి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవ, జెడ్పీటీసీ భరత్‌ప్రసాద్, డీఎంహెచ్ఓ డాక్టర్ సుధాకర్‌లాల్, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ రమేష్‌చంద్ర, కౌన్సిలర్ బోజిరెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం, డాక్టర్ యశోద భాయి, స్వర్ణలత, సందీప్, రాధిక, సూర్య తదితరులు ఉన్నారు.

# అక్రమ రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలి



**-డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

వంగూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త: అనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదోడి గృహ కల్పనను సహకారం చేసేందుకు ప్లాట్లను లబ్దిదారులకు కాకుండా ఇతరులపై అక్రమంగా కొంత మంది అధికారులను బెదిరింపులకు పాల్పడి అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నారని, వాటిని వెంటనే నిలిపివేయాలని డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ డిమాండ్ చేశారు. వంగూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు అచలపక్షం ఆధ్వర్యంలో నిరసన, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా వంశీకృష్ణ మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వాలు అందుబాటులో ఉండి సహాయం చేయాలి కానీ, అనాడు అందించిన ఫలాలను తమకు అనుకూలమైన వ్యక్తులకు అక్రమంగా కట్టబెట్టడమేమిటని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ 3 ఎకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లను అందించి వారిని ఆదుకుంటామన్న మాటలు నేటికి నేరవేర్చక పోవడమేమిటని ఆయన ప్రశ్నించారు. అచ్చంపేట నియోజకవర్గంలో ప్రజాస్వామ్యం లేదని, అధికారులు పాలకులు గుప్పిట్లో పెట్టుకొని ఇష్టాను సారంగా వ్యవహరిస్తూ పేద ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గాజరలో చేపడుతున్న అక్రమ కట్టడాలను నిలిపివేసి నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని వారు పేర్కొన్నారు. అక్రమ కట్టాలను, అక్రమ రిజిస్ట్రేషన్లు నిలిపి వేయాలని తహసీల్దార్ రాజునాయక్‌కు వినతి పత్రం అందించారు. అనంతరం వీఆర్ఎలు చేపడుతున్న నిరసన కార్యక్రమం నేటికి 39వ రోజుకు చేరుకోవడంతో డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపి ప్రసంగించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రమేష్‌గౌడ్, నాయకులు పాండురంగారెడ్డి, సర్పంచ్‌లు మల్లయ్య, పరుశరాములు, నాయకులు సతీష్‌రెడ్డి, నారాయణరెడ్డి, ముత్యాలు, జనార్ధన్, చంద్రశేఖర్, శంకర్, రమేష్, స్వామి, శ్రీనివాస్, నాగరాజు, సత్యం, మోహన్, యాదగిరిరావు, గెల్వల్‌రావు తదితరులు ఉన్నారు.

## ఎల్ఐసీపై జీఎస్టీ రద్దు చేయాలి

**మహబూబ్‌నగర్ టౌన్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** ఎల్ఐసీపై జీఎస్టీ రద్దు చేయాలని కోరుతూ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐఏఎఫ్ఐ) జోనల్ నాయకులు కే. కాశీనాథ్, బ్రాంచ్ అధ్యక్షులు హనుమంతు రెడ్డి, నాయకులు లక్ష్మినారాయణ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎల్ఐసీ కార్యాలయం ఎదురుగా ఎల్ఐసీ సంస్థపై జీఎస్టీ రద్దు చేయాలని కోరుతూ జరిగిన నిరసనలో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసీపీ జీఎస్టీ విధించడం సరైంది కాదని, జీఎస్టీ విధించడం వల్ల పాలసీ దారులపై పెను భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎల్ఐసీ ప్రతి ఏటా భారత ప్రభుత్వానికి 2650 కోట్ల రూపాయలు డెవిడెండ్లు చెల్లిస్తుందని, టాక్స్ రూపంలో మరో 10 వేల కోట్లు చెల్లించే ఎల్ఐసీపై భారం వేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎల్ఐసీ పాలసీ దారులకు బోనస్ పెంచాలని, పాలసీ దారుల బాండుపై ఇచ్చే లోన్స్‌పై వడ్డీ రేటును తగ్గించాలని, పాలసీ దారులకు మెరుగైన సేవలందించాలని, ఏజెంట్ల సమస్యలు పరిష్కరించాలని నినదించారు. కార్యక్రమంలో లియాఫీ నాయకులు డివిజన్ ఉపాధ్యక్షులు లక్ష్మి నారాయణ, సీనియర్ నాయకులు కృష్ణవర్ధన్‌రెడ్డి, రామాంజనేయులు, వెంకట్‌రెడ్డి, వేణుగోపాల్, ఆంజనేయులు, శశిధర్, శ్రీను, నరేందర్, సాబయ్య, జగదీష్, బుచ్చిలింగం పాల్గొన్నారు.

## పౌష్టికాహారం మాత్రలపై అవగాహన

**మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్, సెప్టెంబర్1 ప్రభాతవార్త:** పాలమూరు యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ 9వ యూనిట్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం మాత్రలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహా పోషణ వారం రోజు -1 చెస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎస్ఎన్ అర్జున్ కుమార్ ప్రారంభించగా, డా. కె.ప్రవీణ్ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పియు హెల్త్ సెంటర్‌కు చెందిన శ్రీదేవి నర్సు వివిధ కారణాల వల్ల తరచుగా వాడే పౌష్టికాహారం మాత్రల గురించి వివరించి డాక్టర్ సూచించిన వాటిని మాత్రమే ఉపయోగించాలని సలహా ఇచ్చారు. కార్యక్రమాన్ని డా.ఎన్.కిశోర్‌కుమార్, ప్రిన్సిపల్ ప్రొ॥ గిరిజ మంగతాయారు, రిజిస్ట్రార్ శ్రీకాంత్ రాథోడ్, వైస్ ఛాన్సలర్లు ప్రశంసించారు.

## సీపీఎస్ విధానికి వ్యతిరేకంగా ఉపాధ్యాయుల నిరసన

**పాన్‌గల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు మండలంలోని ఉపాధ్యాయులు సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి సీపీఎస్ రద్దు కోరుతూ పీఆర్‌టీయు టీఎస్ నాయకులు తహసిల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం మండల ప్రధాన కార్యదర్శి బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీని సీపీఎస్ విద్రోహ దినంగా పాటిస్తున్నామని, ఉపాధ్యాయులకు వ్యతిరేకంగా ఏర్పడిన సీపీఎస్ ను రద్దు చేసేంతవరకు పీఆర్‌టీయుటీఎస్ పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కనీస భద్రత కల్పించలేని సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

**నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** కనీస భద్రత కల్పించలేని కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్) విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం, జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లాశాఖ డిమాండ్ చేసింది. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని గురువారం సాయంత్రం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అధికారికి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎం. సుదర్శన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మురళిలు మాట్లాడుతూ సిపిఎస్ పథకాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దాదాపు 1,74,000ల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పెన్షన్ రద్దుచేసి, కనీస సామాజిక భద్రత లేని కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం అమలు చేయడం అన్యాయం అన్నారు. పెన్షన్ ఉద్యోగుల హక్కని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంస్కరణలలో భాగంగా సిపిఎస్ పథకాన్ని ప్రవేశపెట్టాయి. ఈ ఉద్యోగ వ్యతిరేక ప్రభుత్వ చర్యను తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఖండిస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ (పిఎస్‌ఆర్‌డిఎ)తో ఒప్పందం రద్దు చేసుకోవాలని, సిపిఎస్ పథకాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్దరించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిటిఎనిరంజన్, బిసిటిఎ వెంకటయ్య, రాష్ట్ర అదనపు కార్యదర్శి ఈశ్వర్, ఎస్‌టియు నాయకులు మధుసూదన్‌రెడ్డి, సురేష్‌బాబు, బాలస్వామి, సాయిబాబు, హనుమ ంత్‌రెడ్డి, శేఖర్, మల్లయ్య, జిల్లా, మండలాలఅధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

**కోయిల్‌కొండ, సెప్టెంబర్1 ప్రభాతవార్త:** ఉద్యోగులు, ఉపాధ్యాయుల కుటుంబాల సామాజిక భద్రతపై తీవ్రమైన ప్రభావం చూపే సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని టిఎస్‌యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి డి. మొగులయ్య అన్నారు. సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ మండలంలో అన్ని పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారని తెలిపారుఇటీవల రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఆయా రాష్ట్రాల ఉద్యోగుల మన్ననలు పొందాయని కనుక తెలంగాణ ప్రభుత్వం కూడా సిపిఎస్‌ను రద్దు చేసి ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలవాలని కోరారు. చనిపోయిన వారి కుటుంబాలకు ఫామిలీ పెన్షన్ అవకాశం ఇచ్చినప్పటికి ఉద్యోగి మరణించే నాటికి తన ప్రాన్ ఖాతాలో నిల్వఉన్న మొత్తాన్ని ప్రభుత్వానికి సరెండర్ చేయాలనే షరతు విధించడం వల్ల ఉద్యోగుల కుటుంబాలలో భయాందోళనలు నెలకొన్నాయని అందుకే పాత పెన్షన్ విధానాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. కావున ఉద్యోగుల, ఉపాధ్యాయుల ఆందోళనలను అర్థం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం పిఎఫ్‌ఆర్‌డిఏ చట్టం నుండి వైదొలిగి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేశారు.

## గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్

**వెల్దండ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని గ్రామాల్లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి విస్తృతంగా పర్యటిస్తున్నారు. చెదురుపల్లి, ఈదమ్మ బండ తాండల్లో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పర్యటించారు. ఆయా గ్రామాల ప్రజలు రాఘవేందర్‌రెడ్డికి జేజేలు పలుకుతూ ఘన స్వాగతం పలికారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి కషి చేస్తానన్నారు. విద్య, వైద్యం, ఉపాధి ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని, ఆ దిశగా ప్రయత్నిస్తూ అభివృద్ధి పరుస్తున్నామని, చెదురుపల్లి గ్రామంలోని పోచమ్మ దేవాలయానికి రూ.5 లక్షలు, ఆంజనేయస్వామి దేవాలయానికి రూ.50వేలు, కోట మైసమ్మ దేవాలయానికి రూ.50వేలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈదమ్మ బండ తాండలో మహంకాళి ఆలయానికి రూ.3లక్షలు, క్రీడాకారులకు క్రీడా సామాగ్రిని అందిస్తున్నట్లు తెలిపారు. పలు అభివృద్ధి పనులను ప్రారంభించి నాణ్యతగా చేపట్టాలన్నారు. గ్రామాలు, తాండలకు సహకరిస్తున్న ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సేవలు ప్రశంసనీయమని ప్రతి ఒక్కరు కొనియాడుతూ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అంతకు ముందు స్థానిక మహిళలతో కలిసి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్, సర్పంచ్ వరలక్ష్మిపంతునాయక్, ఉప సర్పంచ్‌రాజునాయక్, రవి నాయక్, గోపాల్‌నాయక్, మాజీ సర్పంచ్‌లు లాలునాయక్, రాంచంద్రయ్య, చెదురుపల్లి అంజయ్య, నారాయణనాయక్, జగన్, సక్రునాయక్, రవీందర్, కొండలు, మహిపాల్‌నాయక్, శివలాల్, నరేందర్, కిషన్, తిరుపతి, అంజయ్య ఉన్నారు.

## జాతీయ స్థాయి కరాటేలో ఆర్ష్ జమీల్‌కు గ్రాండ్ ఛాంపియన్‌షిప్

**మహబూబ్‌నగర్ టౌన్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో జిల్లా కేంద్రంలోని కింగ్‌షోటోకాన్ కరాటే క్లబ్ విద్యార్థి అర్ష్ జమీల్ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి గ్రాండ్ ఛాంపియన్‌షిప్ అందుకున్నారు. కరాటేలో కటాస్ విభాగంలో బంగారు పథకం సాధించి, గ్రాండ్ చాంపియన్‌షిప్ అందుకుని జపాన్‌కు చెందిన గాండ్ మాస్టర్ కెవిన్ పున కోషి చేతుల మీదుగా ట్రోఫి అందుకున్న అర్ష్‌జమీల్‌ను గురువారం మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహ్ములు అభినందించి సన్మానించారు. కరాటే పోటీల్లో గ్రాండ్ చాంపియన్‌షిప్ సాధించడం సంతోషకంగా ఉందని, కరాటేతో దేహ దారుడ్యంతో పాటు మానసికంగా ఎదగవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కింగ్‌షోటోకాన్ కరాటే క్లబ్ ఫౌండర్ జహంగీర్‌పాషాఖాద్రి పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయ నిర్మాణ పనుల పరిశీలన

**గద్వాల సెప్టెంబర్1 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని పిజెపి క్యాంపు నందు నూతనంగా నిర్మిస్తున్న జిల్లా పోలీస్ కార్యాలయ సముదాయంను జిల్లా ఎస్పీ జె.రంజన్ రతన్‌కుమార్ సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. కార్యాలయాల సముదాయాల పనులు జరుగుతున్న తీరును కార్యాలయానికి వేస్తున్న అప్రోచ్ రోడ్డును పరిశీలించారు. ఇంకా పూర్తి చేయాల్సిన పనులు తదితర వివరాలను కాంట్రాక్టర్ బలీశ్వర్‌రెడ్డి జిల్లా ఎస్పీకి వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ…త్వరగా కార్యాలయ సముదాయ నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకోచ్చేందుకు ప్రారంభోత్స వానికిసిద్ధంగాఉంచాలనికంట్రాక్టర్‌కు సూచించారు.

## పేదింటి ఆడబిడ్డకు కళ్యాణలక్ష్మి వరప్రదాయిని: ఎమ్మెల్యే

**లింగాల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ మానస పుత్రికగా చెప్పబడే కళ్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డలకు వరప్రదాయిని వంటిదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో 86మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నదని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు ఏదో ఒకరూపంలో ప్రతి ఇంటికి అందుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు హనుమంత్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి మాకం తిరుపతయ్య, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సుధీర్‌గౌడ్, కెటి తిరుపతయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మాధవులుగౌడ్, జెసిబి శ్రీనివాసులు, కిట్టు పాల్గొన్నారు.

## వీరప్పయ్య దేవస్థానం చైర్మన్‌గా శివానంద్

**దేవరకద్ర రూరల్,, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** దేవరకద్ర పట్టణ ప్రజల ఆరాధ్యదైవమైన శ్రీ ఈశ్వర వీరప్పయ్య దేవస్థానం నూతన కమిటీ చైర్మెన్‌గా స్థానికుడైన టీఆర్ఎస్ పార్టీ బిసి సెల్ మాజీ మండల అధ్యక్షుడుడు శివానంద్ నియమింపబడ్డారు. ఈ మేరకు గురువారం దేవస్థానం చైర్మెన్‌గా శివానంద్‌ను నియమిస్తూ నియామక ఉత్తర్వులు విడుదలయ్యాయి. దీంతో దేవస్థానం నూతన చైర్మెన్‌గా నియమితులైన శివానంద్‌ను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి. మాజీ అధ్యక్షుడు కెంగూరి శ్రీకాంత్‌యాదవ్, ముడా జిల్లా కమిటీ సభ్యుడులక్ష్మీకాంతరావు(కర్ణంరాజు), పూజారినాగరాజు , నాయకులు నరేందర్‌రెడ్డి, కొండ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్, బాల్‌రాజ్, యుగేందర్‌రెడ్డి, రాము, తిరుపతయ్య, చల్మారెడ్డి, బీను శ్రీనివాస్‌రెడ్డి, నాగేశ్‌లతో పాటు దేవస్థానం కమిటీ సభ్యులు బిక్షపతి, బాల్‌రాజ్, చెన్నయ్య, పద్మమ్మ పాల్గొన్నారు.